VISALAANDHRA VIJAYAWADA Phone No. 274

700117

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: గురువారం జనవరి 10, 1957 ★ సంచిక 267

నెల్లూరు జిల్లాలో మరొక 16 గ్రామాలకు విద్యుచ్ఛక్తి విస్తరణ

హైదరాబాద్, జనవరి 9

కందుకూరు, నెల్లూరు, కావలి తాలూకాలలో 16 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయించింది. వీటికి 16 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

శుక్రవారంనాడు చౌ ఎన్ లై వార్సా ఆగమనం

లండన్, జనవరి 9

చైనా ప్రధాని చౌ ఎన్ లై మాస్కోనుంచి శుక్రవారం నాడు పోలెండ్ రాజధాని వార్సా వస్తారని, వార్సా రేడియో నేడు ప్రకటించింది. అక్కడనుంచి ఆయన బుడాపెస్ట్ వెడతాడు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో పి. డి. ఎఫ్, కమ్యూనిస్టు అభ్యర్థులు

ఆంధ్ర ప్రాంతంలో పది లోక్‌సభ స్థానాలకు, తెలంగాణాలో ఎనిమిది స్థానాలకు పోటీ

సూయజ్ కాలువలో తిరిగి నౌకాయానం

యుద్ధానంతరం తొలిసారిగా పదమూడు నావల ప్రయాణం

కైరో, జనవరి 8

సూయజ్ కాలువలో నౌకాయానం నేడు తిరిగి ప్రారంభమయింది. అక్టోబరులో ఈజిప్టుపై బ్రిటిష్, ఫ్రెంచి దురాక్రమణ ప్రారంభమైన తరువాత ఇన్నాళ్ళకు కాలువలో తిరిగి నౌకలు ప్రయాణం చేశాయి.

హాలాత్తుగా బ్రిటిష్, ఫ్రెంచి దురాక్రమణ నిలుచుకపడడంతో కాలువలో స్తంభించిపోయిన కొన్ని నౌకలలో పదమూడు నౌకలు నేడు మధ్యధరా సముద్రములోకి ప్రయాణంచేశాయి.

బి రాష అధ్యక్షుడు పనిచేస్తున్న కాలువ సరక్షణ నిపుణులు కాలువలో మునిగిపోయిన కొన్ని నౌకలను తొలగించి, నౌకాయానానికి ఒక సన్నని కాలువను ఏర్పరిచారు. ఇప్పుడీ పదమూడు నౌకలూ ఆ మార్గంగుండా కాలువ ప్రయాణంచేసి బచ్చాయి. కాలువ అంతా సరక్షణ అయేలోగా, యాత్రామార్గంగుండా నౌకల ప్రయాణం చేయడానికి కొంత సమయం పడుతుందని ఇప్పుడు రూఢి అయింది. సరక్షణ అధికారులు అన్నారు.

ఈజిప్టు ప్రభుత్వపు పైలట్ కాని పక్షంలో మరో పదమూడు నౌకలూ ఈ సన్నని ఇరుకు మార్గంగుండా, అతి జాగ్రత్తతో నడిపారు.

సూయజ్ కాలువ భవిష్యత్తుపై సంప్రతింపులకు ఈజిప్ట్ సంసిద్ధత

సూయజ్ కాలువ సమస్యను బి రాష తన లోపలి పరిష్కారం కోసం సంప్రతింపులు జరపడానికి ఈజిప్ట్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఈజిప్ట్ సమాచారశాఖాధికారి కర్నల్ సుయ్యద్ హాలీక్ నేడు తెలిపారు.

"అంతే కన కాలాత్రయాలకూ, కవధూళాగానికి జరిగిన అవకాశాన్ని ఈజిప్ట్ సరక్షణకోసం అందుపల్ల ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని బ్రిటిష్, ఫ్రాన్సులతో సంప్రతింపులను ఈజిప్ట్ ప్రభుత్వం నిరాకరిస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు.

ఇజ్రాయిల్ సేనల ఉపసంహారం

తొలిదశ సమాప్తం

తెల్‌అవీవ్, జనవరి 8

ఈజిప్ట్ భూభాగం నుంచి ఇజ్రాయిల్ దీవకల్పంనుండి ఇజ్రాయిల్ దురాక్రమణ సేనల ఉపసంహరణలో తొలిదశ ఈనాడు అర్ధరాత్రితో పూర్తి అవుతుందట.

ఇజ్రాయిల్ విశేషాంగళాళ ప్రతినిధి నేడీ విషయాన్ని ప్రకటించాడు.

ఈతొలిదశ పూర్తి కాకముందే కీలకాయ్ ద్వీపకల్పంలో సుమారుగా 60 కంటోనులు బి రాష సేనల ఆక్రమణలోనికి వస్తుందని అతనన్నాడు.

బ్రిటన్, ఫ్రాన్సులధోరణి

బి రాష ప్రధాన కార్యదర్శి డాగ్ హమ్మర్‌షోల్డ్ విలేకరులతో మాట్లాడుతూ, ఈజిప్ట్‌తో సరోక్షంగా సంప్రతింపులు ప్రారంభించేందుకు బ్రిటన్, ఫ్రాన్సు విముఖత వహించాలని కోరుతున్నాయా కాపిటల్‌లో తెలియజేస్తుంది.

బ్రిటన్, ఫ్రాన్సులలో ప్రత్యక్ష సంప్రతింపులను ఈజిప్ట్ ప్రభుత్వం ఖచ్చితంగా నిరాకరించిందనీ, అందువల్ల ఇప్పుడు హామర్‌షోల్డ్ అడ్డం పెట్టుకొని అయినా రాయబారాలు జరపాలని ఆ రెండు ప్రభుత్వాలూ చూస్తున్నాయనీ వాషింగ్టన్‌లో అధికార వర్గాలవారు అంటున్నారు.

ఈ సంప్రతింపులు జరిగితే న్యూయార్క్‌లో జరుగుతాయనీ, అమెరికా మధ్యస్థంగా వాటిలో పాల్గొనవలసి వస్తే, పరిస్థితి తీవ్రంగా మారుతుందనీ, తన కలతలు దీనివల్ల ఉపయోగించవలసుకుంటుందనీ అంటున్నారు.

యెమెన్‌పై బ్రిటిష్ విమానదాడులు

కైరో, జనవరి 8

యెమెన్ నగరాలపై బ్రిటిష్ విమానదాడులు మానుపటికన్నా నేడు తీవ్రమయ్యాయని కైరోలోని యెమెన్ దౌత్య ప్రతినిధి వర్గంవారు నేడొక ప్రకటనలో తెలిపారు. యెమెన్ ప్రజలను అణచడమే బ్రిటిష్ పనిగా పెట్టుకొన్నదని ఆ ప్రకటనలో తెలిపారు.

ఈ దురాక్రమణ ఇలాగే కొనసాగినట్లయితే, బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ప్రతిఘటించడంలో తన ప్రజలకు తోడ్పడవలసిందిగా యెమెన్ ప్రభుత్వం అన్ని దేశాలనుండీ కలుం టీర్లను ఆహ్వానించగలదని యెమెన్ రాయబారి అబ్దుల్ రహ్మాన్ అల్బేదానీ పత్రికా విలేఖరులకు తెలిపారు.

తన రక్షిత ప్రాంతమైన ఏడెన్‌లో ఒక ప్రదేశాన్ని డిసెంబరు 81 న నేడీని యెమెన్ సైనికులు ఆక్రమించుకున్నారంటూ బ్రిటిష్ ప్రభుత్వం ఈనాడు లండనులో ఒక నిరసన ప్రకటన చేసింది. లండనులోని యెమెన్ రాయబారికి ఆ ప్రకటనను అందజేశారు.

యెమెన్ నగరాలపై బ్రిటిష్ విమానాల దాడులు జరుగుతున్నాయని తెలుపబడిన ప్రకటనలు నిజానికాలంటూ బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రకటనలో పేర్కొన్నదని కూడా లండనుకాస్త

ఆంధ్రప్రదేశ్‌లో కార్బన్ బ్లాక్ కర్మాగారం

స్థాపనసమస్య ఆలోచనలో వున్నదని కిసాన్‌సభకు కేంద్ర పరిశ్రమలశాఖ లేఖ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్రప్రదేశ్‌లో ఒక కార్బన్ బ్లాక్ ఫాక్టరీని స్థాపించే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని స్టాపింగ్ కమిటీలోని పరిశ్రమల శాఖ డైరక్టరు శ్రీ వ్యాసులుగారు ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సభ సంపత్కుమార్ రాండంకు జవాబుగా వ్రాశారు.

మెరైన్ డీజిల్ ఇంజిన్ కర్మాగారం, మరో ఎరువులఫ్యాక్టరీస్థాపన పరిశీలనలో ఉన్నదనికూడా తెలియజేశారు.

మెమోరాండంలో పరిశ్రమలవిషయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడివున్న విషయాన్ని ప్రస్తావించి ఇటీవల కేంద్ర, రాష్ట్ర మంత్రులు పరస్పర విరుద్ధంగా వుండే ప్రకటనలు చేయడం గమనిస్తూ, నిరాశగా వున్న పరిస్థితిని విరమించాలని కిసాన్‌సభ కార్యదర్శి కోరారు. (వి వి)

స్కాండినేవియా సందర్శనకు రష్యా నాయకుల ఆసక్తి

స్టాక్‌హోమ్, జనవరి 8

స్కాండినేవియాను దర్శించాలని అభిలాష వోరోషిలోవ్, బుల్గానిన్ వెల్లడించినట్లు స్వీడన్ కమ్యూనిస్టు పత్రిక "నైబాగ్" మాస్కో విలేఖరి రాశాడు.

నిరుడు బార్న్‌హోల్మ్, స్వీడన్ ప్రధానులు మాస్కో సందర్శించారు. అందువల్ల మారుగా తాము ఆతిథ్యాలను దర్శించ కోరుతున్నామని, కృశ్చేవ్ అన్నారట.

ఎన్నికల సర్దుబాట్లపై సంప్రతింపులకు ప్రత్యేక ఉపసంఘం నియామకం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9

తెలంగాణా ప్రాంతంలో శాసనసభ లోక్‌సభలకు అభ్యర్థుల పేర్లను తెలుపుతూ పి డి యఫ్. కేంద్ర కౌన్సిలువారు నేడొక ప్రకటనచేశారు ఆంధ్ర ప్రాంతంలో లోక్‌సభకు పోటీచేసే విషయమై ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీవారు కూడా నేడొక ప్రకటన చేశారు.

పి డి. ఎఫ్, వారు నేడు 49 శాసనసభ స్థానాలకూ ఏడు పార్లమెంటు స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించారు శాసనసభ అభ్యర్థులలో కమ్యూనిస్టులు 85 మంది, స్వతంత్రులు 11 మంది, డి పి పి వారు ఇద్దరు, పెజెంట్స్ వర్కర్స్‌పార్టీ వారు ఒకరు వున్నారు. లోక్‌సభకు ప్రకటించిన స్థానాలు ఏడింటిలోనూ ఇద్దరు స్వతంత్రులు, ఏనుగురు కమ్యూనిస్టులు.

తెలంగాణా ప్రాంతంలో లోక్‌సభ, శాసనసభలకు అభ్యర్థులను నియమించే సమస్యను గురించి పి డి ఎఫ్ కేంద్రకౌన్సిల్ కాకు మూడు రోజులుగా చర్చలు జరిపినమీదట నేడొక ప్రకటనచేశారు. ఆ యా నియోజకవర్గాలలో పి డి ఎఫ్ తరపున శాసనసభకు పోటీచేసే అభ్యర్థులపేర్లను ప్రకటించారు వారి పేర్లిని

హైదరాబాదు నగరం

పద్మిరెడ్డి అక్బర్ హుసేన్.
యాకూత్‌పురా జహీద్ హుసేన్

మిగతా స్థానాలనుగురించి ఇంకా చర్చలు జరుగుతున్నాయి వారి పేర్లను తర్వాత ప్రకటిస్తారు

హైదరాబాదు జిల్లా

ఇబ్రాహింపట్నం హనుమంతరెడ్డి
పటాన్‌చెరు, నిజామాబాదులను గురించి ఇంకా చర్చలు జరుగుతున్నాయి

ఆదిలాబాద్

ఆదిలాబాదు చాక్టర్ బోలెక్ వార్ (కుంటాల ఆదిలాబాదు మునిసిపల్ చైర్మన్)
ఆసిఫాబాదు రామకృష్ణశాస్త్రి (జనరల్), కాగజ్‌నగర్ పుపేల్ (రిజర్వు)
జహీరాబాద్, సిర్పూరు, లక్సెట్టిపేటల విషయంలో ఇంకా చర్చలు జరుగుతున్నాయి

కరీంనగర్ జిల్లా

పిరిశెట్టి అచ్చుతరావు (జనరల్), సర్సిల్లా (రిజర్వు)
సుల్తానాబాద్ మూరిశెట్టి రాజారావు (జనరల్), స్వామి (రిజర్వు)
కరీంనగర్ పి హెచ్ వెంకటరామారావు
మైదారం ఇ లక్ష్మారెడ్డి
మెట్‌పల్లి ఆనందరావు
జగ్గాల రాజయ్య
ఇందుర్తి చొక్కారావు
చొప్పదండి పి హెచ్ రాజేశ్వరరావు

వరంగలుజిల్లా

చిల్లంచెర్ల కొండపల్లి గోపాలరావు
దోరణపల్లు తీగల సత్యనారాయణ
మునుగు ఎస్ రాజేశ్వరరావు
పరకాల ప్రభాకరెడ్డి (జనరల్)
జనగాం గట్టెట్ గోపాలరెడ్డి (జనరల్)
చెన్నూరు: ఎస్ వి ఆర్ ప్రసాద్
నర్సంపేట ఎ వెంకటేశ్వరరావు
ధర్మసాగర్ పొనుగుంటి మదాకరరావు

ఖమ్మం జిల్లా

మధిర నల్లమలుగిరి ప్రసాద్
పాల్వంచ పర్సా సత్యనారాయణ
బోనకల్లు బట్టిగుండ నాగేశ్వరరావు
ఖమ్మం కర్లాటి కృష్ణయ్య (జనరల్) ఎస్ పెద్దన్న (రిజర్వు)
ఇల్లందు కె ఎల్ నరసింహారావు

నల్లగొండ జిల్లా

ఆలేరు అడుట్ల కమలాదేవి
భువనగిరి రాచి నారాయణరెడ్డి
కొత్తపేట కట్కూరి రామచంద్రారెడ్డి
చివ్వెంపల్లి చిన వెంకటరామారావు
హుజూర్‌నగరు దొడ్డా నర్సయ్య
కోదాడ పల్లా నర్సింహారెడ్డి (జనరల్)
నల్లగొండ బండి వెంకటరెడ్డి
నకిరేకల్లు ధర్మభిక్షం
మిర్యాలగూడెం భీమిరెడ్డి నరసింహారెడ్డి (జనరల్)
తుంగతుర్తి (రిజర్వు)

మహబూబ్‌నగర్

కొల్లాపురం కటికనేని గోపాలరావు
కొండంగల్లు విఠలరావు పాలకూర్

మెదకు జిల్లా

మెదక్ కేవలకిషన్
సిద్దిపేట గురజాలరెడ్డి
నర్సాపురం విఠలరెడ్డి
గజ్వేలి అడుట్ల రామచంద్రారెడ్డి (జనరల్)
జహీరాబాదు కె సి ఆర్ (రిజర్వు)
జహీరాబాదు పరిశంద్ర దత్తు (బలపరుస్తున్న స్వతంత్ర)

నిజామాబాదు జిల్లా

కామారెడ్డి గోపాలరెడ్డి (జనరల్)

పార్లమెంటు అభ్యర్థులు

మెదక్ మక్దూం మొహియుద్దీన్
కరీంనగర్ అన్నం ఎల్లారెడ్డి (జనరల్)
నల్లగొండ కేతులపల్లి వెంకటేశ్వరరావు (జనరల్), కుంటం అచ్చాలు (రిజర్వు)
వరంగల్ వెంకట్యాల రాఘవరావు
మహబూబ్ నగర్ సర్వతోభద్రం రామచంద్రం
ఈ అభ్యర్థులలో కొందరి పైన రిటర్నింగ్ కార్యాలయం ఆదేశాలతో పరిశీలన ఒక స్థానం కోసం రాయడం రాక

ఆంధ్ర కమ్యూనిస్టుకమిటీ జనవరి ఒకటవ తేదీనుంచి ఏడవ తేదీవరకు సమావేశంజరిపి ఎన్నికల వ్యవహారాలను చర్చించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో లోక్‌సభకు కాకినాడ, విజయవాడ, గుడివాడ, నరసాపురం, గుంటూరు, ఒంగోలు, తెనాలి, మార్కాపురం, అనంతపురం నియోజకవర్గాలనుంచి పదిస్థానాలకు పోటీచేయాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినట్లు తెలియజేశారు.

ఇందులో కాకినాడస్థానానికి అభ్యర్థులపేర్లను ప్రకటించారు మిగతా స్థానాలకు పేర్లనుత్వరలో ప్రకటిస్తామని పోలీ ఈ పది స్థానాలూ కాక ఇతర స్థానాలలో ఎన్నికల సర్దుబాట్లకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, అవసరం అని తోస్తే మరికొన్ని స్థానాలకుకూడా కమ్యూనిస్టు అభ్యర్థులను నియమిస్తామనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇప్పుడు ప్రకటించిన పేర్లు ఇవి

గుడివాడ, శ్రీ కడియాల గోపాలరావు (ప్రస్తుత సభ్యుడు)

నరసాపురం శ్రీ ఉద్దంరాజు రాజారావు
గుంటూరు శ్రీ ఎస్ వి ఎల్ నరసింహారావు (ప్రస్తుత సభ్యుడు)
అనంతపురం శ్రీ తరిమెలనాగిరెడ్డి

గత రెండు నెలలుగా పార్టీ జనరల్ కౌన్సిల్, కార్యవర్గ, జిల్లాకమిటీల చర్చలజరిపి అభ్యర్థుల పేర్లను నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో లోక్‌సభకు కాకినాడ, విజయవాడ, గుడివాడ, నరసాపురం, గుంటూరు, అనంతపురం, తెనాలి, మార్కాపురం, ఒంగోలు, అనంతపురం నియోజకవర్గాలనుంచి పదిస్థానాలకు పోటీచేయాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినట్లు తెలియజేశారు.

ఇందులో కాకినాడస్థానానికి అభ్యర్థులపేర్లను ప్రకటించారు మిగతా స్థానాలకు పేర్లనుత్వరలో ప్రకటిస్తామని పోలీ ఈ పది స్థానాలూ కాక ఇతర స్థానాలలో ఎన్నికల సర్దుబాట్లకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, అవసరం అని తోస్తే మరికొన్ని స్థానాలకుకూడా కమ్యూనిస్టు అభ్యర్థులను నియమిస్తామనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇప్పుడు ప్రకటించిన పేర్లు ఇవి

గుడివాడ, శ్రీ కడియాల గోపాలరావు (ప్రస్తుత సభ్యుడు)

అమెరికాపట్ల ఉమ్మడి వైఖరి

ఈజిప్ట్ పత్రిక ప్రకటన

కైరో, జనవరి 8

పదమటి ఆసియా వ్యవహారాల్లోనూ విదేశాలతో - ముఖ్యంగా అమెరికాతో సంబంధాల విషయంలోనూ, ఈజిప్ట్, సిరియా, సౌదీ అరేబియా, జోర్డాన్ ప్రభుత్వాలు ఉమ్మడి వైఖరిని నిర్ణయించుకున్నాయని "అల్ అహ్రామ్" పత్రిక నేడు ప్రకటించింది.

బి రాష హోంవర్ తన పదమటి ఆసియా పథకాన్ని ఆరంభించేలోపల వివరించేందుకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపదలచుకొన్న విషయాన్ని పేర్కొని, ఈ నాలుగు దేశాల ప్రభుత్వాలూ తమతమ అభిప్రాయాలను ఆ ప్రతినిధివర్గానికి నిర్మొహమాటంగా చెప్పదలచుకున్నాయని తెలిపింది.

పదమటి ఆసియా భవిష్యత్తును గురించీ, ఈ రంగంలోని స్వతంత్ర దేశాలు ఆచరించవలసిన విధానాలను గురించీ ఆ నాలుగు దేశాలు కలసి నిన్నటినుండి చర్చలు ప్రారంభించారని 'అల్ అహ్రామ్' తెలిపింది.

"గత ఆరుమాసాల్లో జరిగిన అంతర్జాతీయ కాలక్షేప ఘటనలూ, పదమటి ఆసియాను గురించి బి రాష హోంవర్ మొన్న ప్రకటించిన కొత్త పథకాన్నీ ప్రధానంగా దృష్టిలో ఉంచుకొనే మేము సమావేశమై జరుపుతున్నారు"ని అన్నది.

గుంటూరు జిల్లాలో కౌలుదార్లపై భూస్వాముల, పోలీసుల దౌర్జన్యాలు

అరికట్టవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారి ప్రకటన.

గుంటూరు, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

గుంటూరు జిల్లాలో కొన్ని గ్రామాలలో భూస్వాములు కౌలుదార్లపై దౌర్జన్యం సాగిస్తున్నట్లు, బండ్లమీదపాలెంలో భూస్వామి ఏటేటా కౌలుదార్లు లేకుండా చూచి పన్నుపూర్తి ధాన్యం తెచ్చుకున్నట్లు వార్తలు వచ్చాయి.

రేటూరు గ్రామంలో తమకున్న నూనుకు తెచ్చుకుంటున్న కౌలుదారు ఇంటిపై దాడిచేసి పోలీసు అధికారులు 98 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకొన్నారని, యీ సందర్భములో 88 మంది రైతులను అరెస్టుచేసి వారిపై దొంగతనం కేసు బనాయిస్తున్నట్లు తెలిసింది. పోలీసు అధికారులు సర్వాసుపాలెం, గ్రామము వెళ్ళి కౌలుదార్లను బెదిరించినట్లు తెలిసింది. భూస్వాముల దౌర్జన్యాలను, భూస్వాములు, నిరక్షర పోలీసు అధికారులు కలిసి పాల్పడుతున్న దుష్టులను, నిర్దయాళులను కౌలుదార్లు తట్టుకొంటూ ఓర్పును, ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందుకు వారిని అభినందిస్తున్నాను. కౌలుదారీ చట్టానికి వ్యతిరేకంగా అరాచకాన్ని వ్యాపింపచేస్తున్న భూస్వాములకు అండగా స్థానిక పోలీసు అధికారులు పాల్గొంటే దౌర్జన్యపూర్వక నిర్వాకాలు, బహిరంగంగా తప్పుడు కేసులు చాలా పోయినట్లవుతుంది.

పేటిని ప్రభుత్వం నిర్వర్తించాలని అరెస్టుచేసిన వారిని విడుదలచేయకుండా పోలీసు అధికారులు కౌలుదార్లకు పట్టు ప్రకారము రక్షణలివ్వమని కోరటం కింద్రగా రైతాంగమునకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ పరిస్థితులను గురించి విచారిస్తామని కలిగిస్తామని జిల్లా అధికారులు హామీనిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీటిపై పూర్తి పరిశీలనజరిపి వెంటనే కౌలుదార్లు, భూస్వాములు, కౌలుభూముల జాబితాలను తయారు చేయించాలని, పోలీసు అధికారులు కౌలుదారీ చట్టమునకు విరుద్ధంగా ప్రవర్తించి తప్పుడు కేసులు బనాయించి దుస్థితికి పోకుండా చూచాలని కోరుతున్నాం. భూస్వాములు వ్యాపింపజేస్తున్న అరాచక పరిస్థితులను, పోలీసు అధికారుల అక్రమచర్యలు అరికట్టకపోతే ప్రభుత్వం చట్టాన్ని కమ్ముకోవడం దవుతుందని హెచ్చరిస్తున్నాను.

కౌలుదార్ల పరిస్థితులపై జిల్లా అధికారులతో చర్చ

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొంటాలసత్యనారాయణగారు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారు 7-1 57 న నేడీన జిల్లా మేజస్ట్రేట్‌ను కలిశారు. గ్రామాలలో భూస్వాములు కౌలుదార్లపై సాగిస్తున్న దౌర్జన్యాలను గురించి, రేటూరు, సర్వాసుపాలెం, కొండలరావు గ్రామాలలో వారిని అండగా పోలీసుల దౌరాంతాలు, నిర్దయాళులను గురించి వివరించారు. అందరి పక్షాలనూ చర్చించారు. జిల్లాకలెక్టరుగారు యీ విషయాలను పరిశీలిస్తామన్నారు. శ్రీ కొల్లా వెంకయ్యగారు కడపజిల్లా పోలీసు సూపరింటెండెంటును కలిసి యీ పక్షాలను చర్చించారు. కౌలుదారీ చట్టము యీ పక్షపాతము అమలు జరగకపోతే అశాంతి తప్పక కలిగిస్తుందని, రేటూరులో అరెస్టులను గురించి వెంటనే సమాచారము తెప్పిస్తామని అన్నారు.

శ్రీ కె. పి. యస్. విమాన మార్గపయనం

హంగరీలో పరిశీలన సమాప్తి

బుడాపెస్ట్, జనవరి 8

హంగరీలో పరిస్థితులను పరిశీలిస్తూ రెండు వారాలు గడిపిన తర్వాత భారత రాయబారి శ్రీ కె పి యస్ మీనన్ నేడు మాస్కో పయనమై వెళ్ళారు.

బుడాపెస్టులోనే మొదట ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, "ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నట్లు ఇతర రాజకీయ పార్టీలలో ఉద్యోగ కలిగిందని, రేటూరులో అరెస్టులను గురించి వెంటనే సమాచారము తెప్పిస్తాను" అని అన్నారు.

1957 జనవరి 10 గురువారం
శ్రీ దుర్ముఖినామ సంవత్సరం
పుష్య శుద్ధ
నవమి రా 8-27
అశ్వ సా. 5 42
ఉత్తరాషాఢ రాత్రి ప్రవేశం

విశాలాంధ్ర

గురువారం 10 1 57

కౌలుదార్లపై దౌర్జన్యాలు

గుంటూరుజిల్లాలో కౌలుదార్లపై భూస్వాములుపోలీసుల మద్దతుతో సాగిస్తున్న దౌర్జన్యాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి

* బాపట్లతాలూకా రేటూరు గ్రామంలో పొలం నుండి ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకుంటున్న యాకూబ్ అను కౌలుదారును గ్రామమునసబు అటకాయించినట్లు,మునసబు రిపోర్టు నాధారంగాచేసుకొని పోలీసులు యాకూబ్ ఇంటిపై దాడి, చేసి 98 బసాల ధాన్యాన్నిస్వాధీనం చేసుకొని యాకూబ్‌తో సహా మొత్తం 33 మంది కౌలుదార్లను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. అదే తాలూకా బండ్లవారి పాలెంలో భూస్వాములు, వారి ఏజంట్లు కౌలుదార్లు ఊళ్లోలేని సమయంలో వారి భూములలో ప్రవేశించి ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు అధికారులు గ్రామాలకు వెళ్ళి, కౌలుదారీ చట్టం క్రింద రైతులు తాసీల్దారుకు పెట్టుకున్న పిటీషన్లను ఉపసంహరించు కోవలసిందిగా బెదిరిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి

ఇంతకంటె దారుణమైన చర్య మరొకటి ఉండబోదు ఏమంటే, ఆంధ్ర ప్రభుత్వం చేసిన కౌలుదారీ చట్టాన్ని అనుసరించే, కౌలుదారులు తాసీల్దారులకు పిటీషనులు పెట్టుకుంటున్నారు ఒక్క బాపట్ల తాలూకాలోనే 1500 మంది కౌలుదార్లు పిటిషన్లు పెట్టుకున్నారని కాని అధికారులు వాటిపై ఎట్టి చర్య తీసుకోటం లేదనికూడ తెలుస్తున్నది తమకు న్యాయమైన కౌలురేటు నిర్ణయించవలసిందిగా కౌలుదార్లు తాసీల్దారుకు దరఖాస్తులు పెట్టుకోవలెనని, ఆ నిర్ణయం జరిగేలోగా, పాతరేట్ల ప్రకారం మొత్తం డబ్బును కౌలుదార్లు తాసీల్దారు వద్ద డిపాజిట్ చేయాలని కౌల్దారీచట్టం స్పష్టంగా నిర్దేశిస్తున్నది ప్రభుత్వ చట్టాన్ని అమలుజరిపే బాధ్యత గల పోలీసు అధికారులు, చట్టాన్ని అమలు జరుపుతున్న కౌల్దార్లకు వ్యతిరేకంగా చట్టాన్ని ఉల్లంఘించి భూస్వాములకు ముద్దతు నివ్వడం కంటె అక్షేపణీయమైనవిషయం మరొకటిలేదు 'కంచె యే చేను మేసినట్లు' ప్రభుత్వాధికారులే చట్టం అమలు జరుగకుండా అడ్డుతగలటం అరాచకత్వంతప్ప మరొకటికాదు

కౌలుదారీ చట్టాన్ని నిరుపయోగం చేసేందుకు భూస్వాములు అనేక పద్ధతులవలంబిస్తున్నారు పాత కౌలురేట్ల ప్రకారం దాక్షిణ్యంగా ధాన్యాన్ని కౌలుదార్ల పొలాలనుండి స్వాధీనం చేసుకోటానికి పూనుకోవటం, కౌలుదార్లను భూములనుండి తొలగించటం, తాసీల్దారుకు పిటీషనులు పెటవద్దని బెదరించడం – ఇవి చట్టాన్ని భగ్నం చేయటానికి భూస్వాము లవలంబిస్తున్న పద్ధతులు. ఈ చట్ట విరుద్ధ చర్యలలో వారికి పోలీసుల మద్దతు లభిస్తున్నదంటే, కాంగ్రెసు మంత్రివర్గంలో భూస్వాములకు ఎంతటి ప్రాబల్యమున్నదో బోధపడగలదు

ఆంధ్రకౌలుదారీ చట్టం వ్యాసయి ఇప్పటికి ఐదునెలలయింది. ఈ చట్టాన్ననుసరించి ఒకటోరకం నీటి వసతులుగల భూమిలో మాటికి 50 వంతులు రెండోరకం భూములలో మాటికి 33⅓ వంతులు, మెట్టపంటలు, వ్యాపార పంటలువండే ఇతర భూములలో మాటికి 45వంతులు కౌలురేటుగా నిర్ణయించబడ్డది కేంద్రప్రభుత్వం ఆమోదించిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కౌలురేటు ఏ పరిస్థితులలోను మాటికి 20 – 25 వంతులకంటె హెచ్చుగా ఉండరాదని సూచించగా, ఆంధ్రప్రభుత్వం పైసూచనను త్రోసిరాజని మాటికి 50 వంతులనుండి 40 వంతుల వరకు కౌలురేటుగా నిర్ణయించింది ఆంధ్ర మంత్రివర్గంపై భూస్వామ్య శక్తులకుగల పట్టు వలనకే ఇట్టిచట్టం వ్యాసయింది

పోని యీ చట్టాన్నైనా ప్రభుత్వం సక్రమంగా అమలు జరుపుతున్నదా అంటే అదీలేదు చట్టంవ్యాసయి నేటికి అయిదు నెలలయినప్పటికీ, చట్టాన్ని ఎలా అమలుజరపాలో తెలియజేసే నిబంధనలను ప్రభుత్వం తయారుచేసి జిల్లా తాలూకా అధికారులకు అందజేయలేదు ఈ కారణంవల్ల, కౌలురేటును నిర్ణయించవలసిందిగా కౌలుదార్లు తాసీల్దార్లకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ, వారు ఎట్టి చర్య తీసుకోవటంలేదు 'ఈ సంవత్సరం ఈ చట్టం అమలుజరుగుతున్నట్లు మాకు తెలియదని కూడా కొందరు జిల్లా అధికారులు సమాధానం ఇస్తున్నారంటే, అధికార యంత్రాంగంలోజాప్యం ఎంత కొంకితనం ఎంత హెచ్చుగా ఉందో బోధపడగలదు

కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనేకదలి కౌలుదారీ చట్టానికి సంబంధించిన నిబంధనలను తయారు చేసి జిల్లా తాలూకా అధికారులకు పంపించాలి గుంటూరు జిల్లాలో అరెస్టు చేయబడిన కౌలుదార్లందరినీ వెంటనే విడుదలచేయాలి భూస్వాముల చట్ట వ్యతిరేక చర్యలను నిరోధించాలి వారికి ముద్దతిస్తున్న పోలీసు అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలి

రేడియో దార్మిక శక్తి ప్రమాదం

దచ్ పార్లమెంటులో ప్రభుత్వ ప్రకటన

హేగ్, జనవరి 8

అణ్వాయుధ పరీక్ష ఇప్పుడు జరుగుతున్నట్లు మాదిరిగానే ఇంకా కొంత కాలం జరుగుతున్నట్లయితే ఆహారపదార్థాలు విషపూరితం అయ్యే ప్రమాదం వుందనీ, దానికి తగు జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుందనీ నేడు దచ్ ప్రభుత్వం దచ్ పార్లమెంటులో ప్రకటించింది

అణుశక్తి పరీక్షలు జరిగినప్పుడల్లా వాతావరణంలో రేడియో ధార్మికశక్తి ఎక్కువకావడం కనిపిస్తూందనీ, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకుపయోగించి తా ఈ ప్రమాదంతప్పక పోవచ్చునని, ప్రభుత్వం పార్లమెంటులో పంపిన ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చింది

చైనాలో పారిశ్రామికోత్పత్తి

పెక్కు సరకుల ఉత్పత్తి 1956 లోనే 1957 స్థాయిని అందుకున్న వైనం

పెకింగ్, జనవరి 8

చైనాలో పారిశ్రామికోత్పత్తి 1956కు చేరుకొన్న పథకాన్ని మాటికి బాలసరుకులు మించింది ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 1957కు చేరుకున్న లక్ష్యాన్నికూడా అది మించిపోయింది

చైనాపారిశ్రామికోత్పత్తిలో ఈఏడు పద్నాలుగు ప్రధాన, కత మూడేండ్లకు చాలా హెచ్చు 1955 కన్నా ఇది మాటికి 25 వంతులు హెచ్చు ప్రథమ ప్రణాళికలో ఏటా పారిశ్రామికోత్పత్తి మాటికి 14.7 వంతులు పెరగాలని మాత్రమే నిర్ణయించబడింది

ఈ సంవత్సరాంతానికి, 20 రకాల వస్తువుల ఉత్పత్తి 1957 స్థాయికి చేరుకున్నది ఉక్కు, ఇనుము, బొగ్గు, విద్యుత్ శక్తి, యంత్ర పనిముట్లు, సిమెంటు, సోడాపదార్థములు, అమ్మోనియం సల్ఫేట్, పైర్లు, యంత్రాలలో తయారయ్యే సరుకులు, గనిలోంచి తీసిన సూలు, పత్తి బట్టలు ఇందులో వున్నాయి ఇవేగాక పెక్కు ముఖ్యమైన సరకుల ఉత్పత్తి కూడా, 1957 స్థాయిని మించిపోతున్నవి

భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వటంతో విధానాన్ని అనుసరించి, ఈఏడు యంత్రాల ఉత్పత్తి మొత్తం పారిశ్రామికోత్పత్తిలోన్న ఎక్కువగావుంది మూడియిరువు 19 లక్షల టన్నులు, ఉక్కు 15 లక్షల టన్నులు, ఉక్కుకడ్డీలు 11 లక్షల టన్నులు, బొగ్గు కోటి 15 లక్షల టన్నులు, పెట్రోలియం 210,000 టన్నులు, విద్యుచ్ఛక్తి 800 కోట్ల కిలోవాట్లు, సిమెంటు 1,900,000 టన్నుల నిర్మాణాన్ని పెరిగింది

కేవలం పరిశ్రమలకు ఈ ఏడాదే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి విధానం ఫలితంగా దినుసులుపరకుల ఉత్పత్తి, ఇదివరకటిసంవత్సరాలకన్నా చాలా ఎక్కువగా జరిగింది నిజానికి పోల్చిచెప్పటమే, ఈఏడు బట్టలఉత్పత్తి 118 కోట్లమీటర్లు, పొగిరిన ఉన్నిబట్టలు 8 లక్షల మీటర్లు, యంత్రాలలో తయారయ్యే కాగితం 140,000 టన్నులు,పంచదార110 000టన్నులు, అమోనియానికి ఉపయోగించే సూదిమందు 10 వేల టన్నులు, సైకిళ్లు 210,000 పెరిగాయి మిగతా దినుసులుపరకుల ఉత్పత్తికూడా బాగా పెరిగింది

సోషలిస్టు దేశాల మధ్య అచంచల మైన ఐక్యత

కమ్యూనిస్టుల కర్తవ్యంపై చైనాపార్టీనాయకునిఅభిభాషణ

బుఖారెస్ట్, జనవరి 8

ప్రస్తుతం రుమేనియాలో పర్యటిస్తున్న చైనా జాతీయ కాంగ్రెస ప్రతినిధి వర్గానికి రుమేనియా జాతీయ కాంగ్రెసపక్ష ఇటీవల సమావేశం జరిగిన సందర్భంలో చైనా కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు, పెంగ్ చెన్ ప్రసంగిస్తూ, సోషలిస్టు దేశాలమధ్యగల ఉమ్మడి ఆశయాలను పొడుకుచెప్పాడు

ఆయన ఇలా అన్నాడు

"మన సోషలిస్టు దేశాలప్రజలకు, యూక్రెయిన్ – తెగిపడంలో ఉమ్మడి ఐక్యతయున్నది మన కక్ష ఉమ్మడి ప్రయోజనాలు, సమస్యలు మన్నవి మన ఉమ్మడి అభ్యుదయానికు పరస్పర సహాయం అవసరం ఇక్కడ సోషలిస్టు దేశాల మధ్య అచంచలమైన స్నేహానికి, ఐక్యతకు దృఢమైన ప్రాతిపదిక ఏర్పడుతుంది ఈ ప్రాతిపదిక ఏకశక్తి కలదు జాలదు

మా పర్యటనలో రుమేనియన్, సోవియట్, చెకోస్లోవేకియన్ ప్రజలు గాఢమైన స్వాగతం ఇచ్చారు వారిచ్చిన అతిథి సత్కారం, ఈ ప్రగాఢ స్నేహాన్ని, ఐక్యతను మేము గ్రహించేట్లు చేసింది శాంతి ప్రజాస్వామ్య సోషలిస్టు శిబిరం గొప్పతనాన్నికూడా మేము గమనించాము

సోవియట్ యూనియన్ కూడా కక్షాన పోషలిస్టు దేశాల మధ్య ఐక్యతను, ఆయాదేశాలలో ఐక్యతను పటిష్టపర్చడం ప్రపంచ మంతటా కమ్యూనిస్టుల ప్రాథమిక కర్తవ్యం

అన్నివిధాలా అభివృద్ధి చెందిన సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలకు అపారమైన అనుభవాన్ని, పాండిత్య, శాస్త్రీయ సహాయాన్ని అందజేసింది

మా దేశమూ, ఇతర శాంతి కాముక దేశాలూ అభివృద్ధి పొందడమంటే, శాంతి ప్రజాతంత్ర, సోషలిస్టు శిబిరం అభివృద్ధి పొందడమన్నమాట యుద్ధ ప్రమాదానికి ఇది నిరోధం శాంతినిరోధ ప్రజల, దేశాల భద్రతకు, సౌభాగ్యానికి మేమూ సోషలిస్టు, స్వతంత్ర దేశాలలో విప్లవాన్ని పురిగొల్పి, తమ దుష్కృత్యాలకు, ఇతరులను బలిపశువులు చేయడమనే పేరు పెట్టుకునే యుద్ధ మాడటానికి సన్నాహం

సామ్రాజ్యవాదులు, వారి సహచరులు, విప్లవ విద్రోహులు మమల్ని ఎడాపెడా నిందలకు గురిచేశారు కాని అట్టి విప్లవాంతర మార్గమత చరిత్రను మేమెప్పుడూ అవలంబించలేదు ఆశోధనలకు, సామ్రాజ్యవాదుల దేశాలు, దానిని నడిపించలేవని, కార్మికవర్గంయొక్క, సామాన్య ప్రజల యొక్క అభీష్టమే దానికి మార్గదర్శకాలవని స్పష్టపరుస్తుంది

సామ్రాజ్యవాదులు, వారిశత్రువులు ఎంత అయిష్టం చూపినప్పటికీ అల్లర్లకు, విద్రోహానికి శాంతి ప్రశాంతత భగ్నమవుతుపటికీ, శాంతి ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులు క్రమంగా విజయాలను చూరగొంటున్నాయి సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులు క్షీణించి నశించిపోతున్నారు

అందుచేత, సోవియట్ కాయకార్మికులు సోషలిస్టు దేశాలకు శాంతి, కాముక దేశాలకు మధ్య, సమస్యలు పరస్పర లాభాల ప్రాతిపదికపై సంతృప్తికరాన్ని దృఢపర్చడం మన కర్తవ్యం.

శాంతి యుద్ధాన్ని ఓడిస్తుందని, ప్రజానీకం ఆర్థిక సుస్థిరతకు దారులను ఏర్పరుస్తారని, సోషలిజం పెట్టుబడిదారీ విధానాన్ని ఓడిస్తుందని, కొలుగు చీకటిని తరిమేస్తుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాం"

సోవియట్ వైద్యం ప్రాశస్త్యత

మాస్కో, జనవరి 8

అఖిలభారత తంతి తపాలాశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ టి ఎస్ రామానుజంగారికి శిరకాలంగా ఎక్కువగా జబర్దస్తీకలిగిన రెండు వ్యాధులను సోవియట్ వైద్యులు అదుపుచేశారు అయన పుట్టినప్పుడే తల్లిదండ్రులుమరణించారు రెండు వ్యాధులు సంక్రమించాయి ఒకటి అతిమూత్ర వ్యాధి, రెండవది ఉబ్బసం అయన మాస్కో రావడమే, రెండు యూరోపియన్ శాస్త్రాలను దర్శించారు అక్కడ ప్రముఖ వైద్యులు అయన రోగం తగ్గుతుందనే ఆశ కలిగించ లేకపోయారు ఒడెస్, పారిస్‌లను దర్శించినతర్వాత అయన మాస్కో వచ్చారు

శ్రీ రామానుజం "సోవియట్ రష్యా" అనేపత్రికలో ఇలా రాశారు

"ఈరోగాలకు అనేక సంవత్సరాల పాటు నేను తీసుకున్న చికిత్స వైద్యంలో నా విశ్వాసాన్ని సడలించివేసింది నేను కడలలేని స్థితికివచ్చాను ఈరోగం నా జీవనశ్వాసను పీల్చివేసింది ఈ కాలాన్ని మాత్రమే అవృష్టం నాకు పట్టదనే నిర్ణయానికి వచ్చాను ఇప్పుడు నేను స్వేచ్ఛగా శ్వాస పీల్చగలుగుతున్నాను ఇక్కడ నుండి మద్రాసుకు వదిలిపోగలనా అనేంత సత్తువ నాలోవున్నట్టున్నది సోవియట్ కాటేజ్లో నన్ను కాపాడాక 4వ వారంలో ఇంజెక్షన్ మందులు తగ్గనిభాగం నా శరీరంలోకి లేదు కాని ఇక్కడికి వచ్చిన తర్వాత కాటేజ్ ఎలిజబెత్ నిరోధ యెన్నా వల్లనా అసలు ఇంజెక్షన్లే అవసరంలేదని, ఇన్సులిన్ అవసరే అవసరమని చెప్పారు నా లోపలో ఆశ్చర్యం కలిగింది

సోవియట్ కాటేజ్లు నాకు మంచి చికిత్స చేశారు నాకిష్టమైన పదార్థాలైన ఆరోగ్యం చేకూరింది నేను మాస్కోకు వచ్చినప్పుడు నా వయస్సు 50, ఇప్పుడు నా వయస్సు మధ్యవయ్యే అనుకోండి"

రామానుజం భార్యకూడా అయనతో వచ్చారు "సోవియట్ వైద్యంలో మా విశ్వాసం సరియైనదనే నమ్మకం కలిగింది నా భర్త ఇప్పుడు ఎంత బాగున్నారంటే, ఈ తీర్థుకాల వ్యాధి నుంచి అయన విముక్తి కావడం గాంధీలాగా వుంది" అని ఆమె అన్నారు

సోషలిస్టు దేశాలతో వియత్నాం సంబంధాలు

స్వాతంత్ర్యానికి హామీ అని ప్రధాని ఫాంవాన్‌డాంగ్‌వివరణ

హనోయ్, జనవరి 8

వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ (ఉత్తర వియత్నాం) ప్రధాని ఫామ్ వాన్‌డాంగ్, జాతీయ శాసనసభలో ప్రభుత్వ కార్యకలాపాలను గురించి నివేదిక ఇస్తూ, అమెరికా ఇపుడు దాదాపు దక్షిణవియత్నాం మంతటినీ ఆక్రమించిందని తెలిపాడు

ఇదివరలో ఫ్రెంచి కలనదాసులపై జరిపినట్లే, ఇప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదులపై వియత్నాం ప్రజల విప్లవపోరాటాన్ని నడపాలన్నాడు

ఉత్తర వియత్నాంను స్థిరీకరించుతూంటూ, దక్షిణ వియత్నాంను నష్టపెట్టకూడా, దేశాన్ని సమైక్యం చేయడానికి ప్రయత్నాలు జరపాలని ఫామ్ వాన్‌డాంగ్ అన్నాడు ఇందుకు సరియైన వాతావరణం కల్పించడానికి, అధమ వియత్నాంల మధ్య పారాణ సంబంధాల పెంపుదలకు పోరాటాన్ని ఉధృత పరచాలన్నాడు జెనీవా ఒప్పందాలను ఇందుకు పాతనం చేయకోవాలన్నాడు

అంతర్జాతీయ పరిస్థితిని వియత్నాం విదేశాంక విధానాన్ని అయన సమీక్షిస్తూ,సోషలిస్టుదేశాలతో,ముఖ్యంగా సోవియట్ యూనియన్, చైనాలతో తన్నిహిత సంబంధాలను కృషి చేయడం వియత్నాం విదేశాంక విధానానికి ప్రాతిపదిక అన్నాడు సమానత్వం భాగాలిక భద్రతపట్ల గౌరవం, సర్వసమాధికారం, జాతీయ స్వాతంత్ర్యం, అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడం అనే మూలాలపై ఈ సంబంధాలు ఆధారపడాలన్నాడు

సోషలిస్టు దేశాలతో వియత్నాం మైత్రి వియత్నాం స్వాతంత్ర్యానికి, సౌభాగ్యానికి, పునరైక్యీకరణ పోరాటానికి, హామీ అని అన్నాడు పైచేర్కొన్న విషయాల ప్రాతిపదికపై ఆసియాలోని అన్ని దేశాలతో స్నేహ సహకారాల అభివృద్ధి వియత్నాం అభిలషిస్తోందన్నాడు

ఉత్తర వియత్నాం జాతీయ పునర్నిర్మాణాన్ని గురించి చెబుతూ, భూస్వామ్యవిధానం వ్యతిరేక కర్తవ్యాలు దాదాపు పూర్తిఅయిన తన్నాడు భూసంస్కరణలలో జరిగినలోపాలను ప్రభుత్వమూ, పార్టీ సరిదిద్దినతర్వాత, గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితు లు సద్దుమణుగుతున్నాయన్నాడు 1956 లోపల బాగా పండడం కూడా ఇందుకు కారణమన్నాడు

బంజరు భూమిలో మాటికి 85 వంతులను ప్రభుత్వం పొగుచేసి తెచ్చిందని, 1956 లో మరింత 4,182,000 టన్నులకు చేరిందని అని యుద్ధాత్పూర్వం కన్న పంటకన్న హెచ్చుఅని, ఫామ్ వాన్ డాంగ్ చెప్పాడు వ్యాపార పంటలు, పశుపోషణ, అటవీశాఖ, మత్స్య పరిశ్రమలు కూడా చక్కబడ్డాయన్నాడు

ప్రభుత్వ యాజమాన్యాన గల పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరకుల విలువ, మొత్తం పారిశ్రామిక సరకుల విలువలో మాటికి 45 వంతులకు చేరిందన్నాడు 1955 లో ఈ నిష్పత్తి మాటికి 20 మాత్రమే వుంది 1956లో ప్రజాఖర్చు పరిశ్రమ పేర్పుతులుపుత్పత్తి చేయడం సంవత్సరానికి రెట్టింపు అయింది రవాణా, రహదార్లు, వాణిజ్యం కూడా బాగా అభివృద్ధి చెందాయి

1956 లో ప్రభుత్వ ఆదాయం 1955 కన్నా మాటికి 84 వంతులు ఎక్కువ ఇందులో మూడింటి రెండు వంతులు ఆర్థిక పునర్నిర్మాణానికి, సాంస్కృతిక కార్యకలాపాలకు ఖర్చుయింది 1957 ఆర్థికవిధానం, వ్యవసాయాన్ని, పరిశ్రమలను అభివృద్ధి చేయడంపైన, జాతీయ ఆర్థిక జీవనాన్ని పెంపొందించడంపైన కేంద్రీకరించబడుతుంది

మరొక మూలేళ్ళలో ఉత్తర వియత్నాంలో నిరక్షరాస్యత నిర్మూలించబడుతుంది. ఇప్పటికే 5046 పాఠశాలల్లో,950000 విద్యార్థులున్నారు స్కూళ్ళసంఖ్య 1939 కి మూడురెట్లు అప్పటికన్నా మిడిల్ స్కూల్ విద్యార్థుల ఎనిమిదిరెట్లు, యూనివర్సిటీ విద్యార్థులు నాలుగురెట్లు పెరిగారు

ప్రజలలో ఐక్యతను పెంపొందించవలసిన అవసరాన్ని ఫామ్ వాన్ డాంగ్ నొక్కి చెప్పాడు ప్రజాస్వామ్యాన్ని విస్తరింప చేస్తూనే, నూతన ప్రజాతంత్ర వ్యవస్థను పెంపొందించి, సోషలిజం వైపు పోగడానికి, గ్రామీణ నిర్మాణాన్ని శక్తివంతం చేయడం అవసరమన్నాడు

పెట్టుబడి లాభాల పన్నువల్ల 5 నుంచి 8 కోట్లవరకు రాబడి

ఈ ఏడాది అంచనాలపై ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8

ఇటీవల లోకసభలో ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి లాభాల పన్నువల్ల 1957-58 సంవత్సరంలో ప్రభుత్వానికి అయిదునుంచి ఎనిమిదికోట్లవరకూ లాభం రాగలదని అంచనా వేస్తున్నట్లు నేడు ప్రభుత్వప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ప్రభుత్వం విధిగా స్వాధీనం చేసుకొన్న ఆస్తులమీదకూడా ఈ పన్ను వుంటుందని ఆయన అన్నాడు

ఒక వ్యక్తిదగ్గర ఎంత ఆస్తి వున్నప్పటికీ, దానికి ధర ఎంత పెరిగినప్పటికీ పన్ను వుండబోదు కాని అతడు ఆ డబ్బు అమ్మి మరొకరికి దక్షిణ కలిగితే పన్ను వసూలుచేయడం జరుగుతుంది అని ఆయన చెప్పాడు ఈ పన్నును ఆస్తి అమ్మకం ధరమీద వేయడం అమ్మకం ధరమీద కూడా వేయడం కాగా ఆ రెండింటికి కలిపి లేదా అంటే కొనుగోలుకూ అమ్మకానికి కలిపి లేదా మీద వేస్తారు అని ఆయన అన్నాడు

ఇప్పటికి అమెరికాలో అమలులో వున్న పన్నుకన్న బ్రిటిష్ ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్ కాల్డార్ సూచించి దానికన్నాకూడా ఇది సులభమైన పన్ను అన్నాడు

పెట్టుబడిమీద సంపాదించిన అన్ని లాభాలకూ పన్ను వుండబోదన్నాడు పంట భూములు, వ్యక్తికి చెందిన వస్తువులు, కృషి పరికరాలు అమ్మి వస్తువు పన్ను ఉండదు అలాగే బహుమానాలు, అవిభక్త హిందూ కుటుంబంలోని ఆస్తి పంపిణీలకు కూడా ఈ పన్ను వర్తించదు

కొత్త ఇంటిని కొనడంలోనూ పాత ఇంటిని అమ్ముకుంటే పన్నువుండదు కృషి ఆస్తి 50 వేలకు మించని చిన్న ఇంటికొనుగోలు తమ ఇళ్ళలో ఒకదాన్ని 25 వేలకు లోగా అమ్మకాలపై పన్ను వుండదు

ఏడాదికి సంపాదించిన పెట్టుబడి లాభం అయిదు వేలకు తక్కువగా వున్నప్పటికీ పన్నువుండదు తక్కువ ఆదాయాలు కలవారి పొదుపుకు వ్యక్తుల ఆదాయంలో పన్ను వేయరాదు కాని, ఈ పొదుపుకు పంపిణీకు వర్తించదు

పెట్టుబడి లాభాలు సంపాదించిన వ్యక్తి కొనుగోలుకూ, అమ్మకానికి కలిపి లేదా పైనాల 1954 జనవరి ఒకటవ తేదీనాటికి మరింత్రపజేసిన ధరలకూ అమ్మిన ధరలకూగల లేదా పైన పన్ను చెల్లించవలసి వుంటుంది

ఇళ్ళ అమ్మకం విషయంలో అదే ప్రాంతంలో అదేసమయంలో ఇండ్ల ధరలనుబట్టే మరింత్ర చేయవలసి వుంటుంది అంటే 1954 జనవరిలోగా సంపాదించిన పెట్టుబడి లాభాలమీద పన్ను వుండబోదని తీసి అర్థం

పెట్టుబడిలాభాల పన్ను ఆదాయం పన్నులోఅంతర్భాగం అందువలన తీసిన దానితోపాటే మరింత్రపజేసి వసూలు చేయాలి

ఇకపోతే ఒకఏడాది కన్నవి నష్టాలను ఆపనుసరుచేటి లాభాలలోంచి తీసివేసి మిగిలినదానికివున్న విధిస్తారు కాని ఐదువేలలోపు ఆదాయానికి పన్నులేనట్లే ఐదువేలలోపు నష్టాన్ని కూడా లాభంలోంచి తీసివేయడానికి మరింత్ర చేయడం

అమెరికా కట్టుకథల్ని అరబ్బులు నమ్మరు

"పాకిస్తాన్ టైమ్స్" వ్యాఖ్య

కరాచీ, జనవరి 8

మధ్యప్రాచ్యంలో అమెరికా పైన అధిక రాజకీయ ప్రాబల్యాన్ని వృద్ధిచేయడానికి ఐసెన్ హోవర్ పథకం ఉద్దేశించబడిందని, "పాకిస్తాన్ టైమ్స్" పత్రిక సంపాదకీయంలో వ్యాఖ్యానించింది తీసివల్ల ప్రచ్ఛన్న యుద్ధ ప్రాంతం పెరుగుతుందని, ఉద్రిక్త వాతావరణం వ్యాపిస్తుందని పేర్కొన్నాడు

జాతీయ విప్లవ ప్రవాహం మండు, సామ్రాజ్యవాదశక్తుల నిర్వీర్య పారిపోతున్న ప్రాంతంలో ప్రవేశించడమే, ఐసెన్ హోవర్ పథకం లక్ష్యమన్నది బ్రిటన్ తనవంతుకాని ఆ ప్రాంతంలో కక్షిపోలీసుగా వ్యవహరిస్తూ వచ్చింది ఇప్పుడు అమెరికా ఆ పాత్రను నీడ్చేందుకానికి ముందుకువస్తున్నది అంటే ఇరవైదేశాల మధ్యప్రాచ్యాన్ని అమెరికన్ ప్రాబల్య ప్రాంతంగా వాషింగ్టన్ మారుచేస్తుందన్నమాట

"సోవియట్ దురాక్రమణ"గురించి అమెరికా చెప్పే కట్టుకథలను ప్రస్తావిస్తూ, "ఈజిప్టుపై దురాక్రమణ ప్రారంభించిన తర్వాతే బ్రిటన్ ఈ సాకుకే తూట్లుపొడిచి విదుర్భుతల నోరు మూయించివేసింది ఇటీవల మిడిల్ ఈస్ట్‌కు కానీ మిత్రులు కక్షణ ఇచ్చిన విధానాన్ని బట్టి, తాము ఇక ఎవ్వరి రక్షణ మా స్వీకరించడానికి సుముఖాన్ని అరబ్బులు వేచ్చుకున్నారు" అని పాకిస్తాన్ టైమ్స్ పేర్కొన్నది

హంగరీ విద్రోహులతో అమెరికా గూఢచారి శాఖ సంబంధాలు

బెల్గ్రేడ్, జనవరి 8

హంగరీ విప్లవ ప్రతిఘాతకులతో, అమెరికా గూఢచారి దళానికి గల ప్రత్యక్ష సంబంధాలను నిరూపించే మరికొన్ని వివరాలు, విదేశాల రాజకీయ వర్గాలలో తెలియ వచ్చినట్లు "బెల్గ్రేడర్ టేటుంగ్" పత్రిక స్తోంది

హంగరీలో విప్లవ ప్రతిఘాతం విజృంభించిన సమయంలో, అమెరికన్ జనరల్ డోనోవన్ రహస్యంగా అనేకసార్లు బుడాపెస్ట్ వెళ్లివచ్చాడట బుడాపెస్ట్‌లో అయన విప్లవ ప్రతిఘాత వర్గాల నాయకులను దూదాపన్నులను కలుసుకున్నారట అంటే దూదాపన్నకు డబ్బూ, పాత్రల బందిపోట్లలో పాల్గొన్నట్లు తేలినందున, అతడు ప్రభుత్వ నాయకుడుగా కనిపించకపోయినా అతని అభిప్రాయానికి డోనోవన్ గౌరవించేవారట

హంగరీలో సోషలిస్టు వర్కర్స్‌పార్టీ శాఖలు

పెక్కు పరిశ్రమలలో స్థాపన

బుడాపెస్ట్, జనవరి 8

హంగరీ సోషలిస్టు వర్కర్స్‌పార్టీ శాఖలు పారిశ్రామిక సంస్థలు,గనులు, రైల్వేలు, వ్యవసాయ సహకార సంఘాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు, మెషిన్ ట్రాక్టర్ స్టేషన్లు మున్నగువాటిలో నెలకొల్పబడుతున్నవి ఇటీవలనే దీనికి సంస్థాగతంగా మెషిన్ ఇరువు ఉత్పత్తి మిల్లులో పార్టీ శాఖ స్థాపించబడింది ఇది దేశంలో అన్నిటికన్నా పెద్ద ఉత్పత్తి స్థావరం

ఇపుడు, ప్రతిప్రాంతంలో 100 – 200 పార్టీ సంస్థలున్నాయి వీటి సభ్యత్వం 1500 నుంచి 5600 వరకు వుంది పెకాస్ ప్రాంతంలో 5600 మంది పార్టీలోచేరారు 5160 మంది జాపోర్స్కు జాత్మర్ ప్రాంతంలో చేరారు ఈ ప్రాంతంలో 40 శతమానం సాంకేతిక సహకార సంఘాలలో పార్టీ సంస్థలు తమ కేంద్రాలు అభివృద్ధి సోషలిస్టు వర్కర్స్‌పార్టీ మొత్తం సభ్యత్వం ఒక లక్షకు చేరింది

'ఎన్.జి.వో.లకువేతననిర్ణాయక సంఘాన్ని నియమించాలి'

ఆంధ్ర ప్రభుత్వ సెక్రటేరియట్ ఎన్. జి. వో. సంఘం తీర్మానం

హైదరాబాదు, జనవరి 8

నాన్‌గెజిటెడ్ అధికారుల జీతాల స్కేళ్ళను నిర్ణయించడంలోనూ మరియు నిర్ణాయకసంఘాన్ని నియమించాలని సెక్రటేరియట్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘంవారు తీర్మానించారు

రాష్ట్ర సెక్రటేరియట్ ఉద్యోగులకు కూడా కేంద్రప్రభుత్వ ఉద్యోగులకిచ్చే జీతభత్యాలే ఇవ్వాలనికోరారు తమలోగా పాత ఆంధ్రఉద్యోగులకూ, మాజీ హైదరాబాదు ఉద్యోగులకూ జీతాలలో కల వ్యత్యాసాన్ని తొలగించాలని కోరారు

బంట్రోతుల జీతాలను కూడా పెంచాలన్నారు

ఈ కోర్కెలకు ప్రభుత్వం సంతృప్తికరమైనధోరణి రాకపోతే ఉత్తర చర్యలేమి గైకొనాలో చర్చించేందుకు తిరిగి జనవరి 25వ సమావేశ మవాలని నిర్ణయించారు

విజయవాడ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ పనివారి సభ

విజయవాడ, జనవరి 8

విజయవాడ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ పనివారిసంఘం, లైన్‌స్టాఫ్ పనివారిసంఘం కాంట్రాక్టరక్షణ ఉద్యోగుల సంఘంవారు పెన్న అతిచారం వాడు ప్రత్యేకసమావేశం జరిపారు ఆసమావేశంలో అఖిలభారత సంఘ కార్యదర్శి ఎస్.పాల్‌సింగ్ పనివారుల కోర్కెలనుగురించీ రెండవ వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించ మనీ వీరి అవసరాన్ని గురించీ ప్రసంగించారు

కాశ్మీర్ సమస్య

భారత వైఖరిని బలపరుస్తూ శ్రీనగర్ కార్మిక కర్షకుల తీర్మానం

శ్రీనగర్, జనవరి 8

భద్రతాసమితిలో కాశ్మీర్ సమస్యపై భారతప్రభుత్వం ఎట్టి వైఖరిని అవలంబించినప్పటికీ

నర్సాపురం మహిళా సంక్షేమ సంఘ కృషి

నర్సాపురం, జనవరి 8

నర్సాపురంలో మహిళా సంక్షేమ సంఘం ఏర్పడి స్త్రీజనాభ్యుదయానికి కృషి చేస్తోంది. మిషనుకట్టు, రాట్నం, ఎంబ్రాయిడరీ, వజాడుశేత, మొదలైన వృత్తులలో, శిక్షణ సంగీతం, నృత్యం మొదలైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మధ్యతరగతి స్త్రీలు ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారు. ఈ సంఘం ఏడాదికొకసారి కార్యాలయంలో డిసెంబరు 4 వ తేదీన రిజిస్టరుచేశారు. స్త్రీలఆరోగ్యం గురించి వారాని కొకారి స్థానిక లేడీ డాక్టరు శ్రీమతి ఇ ఎస్ శాంతమ్మ గారు ఉచితంగా పరిశీలిస్తున్నారు.

గుంటూరు రైస్‌మిల్లు కార్మికుల పోరాటం

బలపరుస్తూ, కడప పట్టణ హోటల్‌వర్కర్సుయూనియన్ తీర్మానం

కడప, జనవరి 6

కడప పట్టణ హోటల్ పనివారి సంఘ కార్యవర్గ సమావేశం రాజీలేని త్రికి వెంకట్రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. చర్చల అనంతరం హోటల్ యజమానులను, పనివారల ప్రతినిధులు సమావేశపరచి పనివారి పోరాట్యా అనుసరించి చర్చలు జరపాలని నిర్ణయం చేసారు.

గుంటూరు రైసుమిల్లు కార్మికులు తమ న్యాయమైన పోరాటంలో పాల్గొన్న సమ్మెను బలపర్చారు. ప్రభుత్వ పోలీసులు సమ్మె సాగించే కార్మికులపై కాల్పులకాయువు ప్రయోగించటం, స్త్రీ పురుష నిర్బంధనలేకుండా కొట్టడం, కార్మికుల కాయకులను అరెస్టుచేయడం చాల అన్యాయమని తెలియజేశారు. పోలీసులకి ఎవ్వరూ పోకూడదని కష్టజీవులందరికీ విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ అంబేద్కర్‌గారి మృతికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి హార్దికమైన తెలిపారు.

సంగీత పాఠశాలలకు ప్రభుత్వ ప్రోత్సాహం

అవసరమని విజయవాడ నాయీబ్రాహ్మణ సభ అభ్యర్థన

విజయవాడ, జనవరి 6

విజయవాడ పట్టణ నాయీబ్రాహ్మణ మహాసభ ఇటీవల శ్రీ కులదారి నాగయ్యగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ పసుమర్తి రామారావుగారు సభను ప్రారంభించారు. సంఘ అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరతను వివరిస్తూ సభలో పలువురు ప్రసంగించారు.

తర్వాత అనంతరం జిల్లాలో సంగీత కళాశాలలు యేర్పాటు చేయాలనీ, ప్రభుత్వం ధనసహాయం చేసి సంగీత శిక్షణ ప్రోత్సహించాలని కోరుతూ తీర్మానాలు చేసారు.

అనంతరం శ్రీ పాలపర్తి శేషపాండ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ పట్నాల కొండలిగారు కార్యదర్శిగాను గల సూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

మద్రాసులో మార్చి 1 వ తేదీ నుంచి 13 వరకు ఎన్నికలు జరుగుతాయి

రైతులను దరిద్రులుగా మార్చే 'డాక్టర్‌మన్' పథకం:

వైరా ప్రాజెక్టు రైతాంగంలో సంచలనం

(విశాలాంధ్ర విలేఖరి)

వైరా, జనవరి 6

మాగాణి భూములకు స్తుశిరెమిమన్ ఇచ్చేవిషయంలో బ్రిటిషు ప్రభుత్వంనాటి 'డాక్టర్‌మన్' ఫార్ములా ననుసరించి రెవెన్యూ ఉద్యోగులు అంచనా కట్టిన ఫలితంగా పంటలు పూర్తిగా పాడైపోయిన వైరా ప్రాజెక్టు రైతులు ప్రభుత్వానికి పూర్తి శిస్తులు చెల్లించక తప్పని పరిస్థితి ఏర్పడింది

డాక్టర్‌మన్ సూత్రం ప్రకారం ఎకరానికి రెండు బస్తాల ధాన్యం పండితే శిస్తు రెమిమన్ ఇవ్వబడదు అంటేగాక అప్పటికప్పుడు పంట కొట్టింది (ఎండకముందే) కూలం, లేక కొలత ద్వారా ఈ సూత్రం ప్రకారం పంట అంచనా కట్టబడుతుంది

ఈ సంవత్సరం మధిరతాలూకాలో అతివృష్టి, అనావృష్టి దోపులకు తోడు పూర్తిగా పైరుపుచ్చుపైర్లతో కాటు పరిపంట కూడా పూర్తిగా దెబ్బతిన్నది.

పంటలకు గొట్టపు తేలులు, తదితర రోగాలు ఆవరించాయని, వాటి నివారణకు తగు సలహా విద్వాంసులని రైతులు వ్యక్తపరచాయి. కాబట్టి నివారణకు అధికారులు అర్థించారు కాని, వారు తమ నిస్సహాయతను చెల్లదించారు. ప్యాడీ మిక్చరు తదితర రసాయనిక ఎరువులను సంతరం సప్లయి చేయలేకపోయింది వ్యవసాయశాఖ

గత మూడు మాసాలుంచి సమ్మెంగా పరిపంటం ప్రభుత్వాధారంగా గల ప్రాజెక్టు రైతాంగం శిస్తు రెమిమన్ ఇవ్వాలిందిగా ఆందోళన చేస్తూ వచ్చింది. రైతుసంఘ కార్యకర్తలు పలుమార్లు ఈ విషయాన్ని అధికార దృష్టికి తీసుకొని వచ్చారు ఫలితంగా రెవెన్యూ, వ్యవసాయశాఖాధికారులు ప్రాజెక్టుప్రాంతంలో పర్యటించి పంటలు పాడైపోయినట్లు గుర్తించారు. ప్రభుత్వానికి తెలిసి తగు సహాయం చేస్తామని రైతులకు, రైతుసంఘ కార్యకర్తలకు అధికారులు హామీలు శిస్తు రెమిమన్ కోసం ఇచ్చే దరఖాస్తులు గడువుదాటి పోయినా తీసుకుంటామని రైతులు చెప్పి చరిచారు అధికారుల హామీలూ పాడు ధోరణి మీద తర్వాత తమకు తగు సహాయం లభిస్తుందని రైతాంగం ఆశించింది

తీవ్రఆందోళన ఫలితంగా తమఫ్ మూలదరఖాస్తులు విచారణకువచ్చాయి రెవెన్యూ ఉద్యోగులు 'డాక్టర్‌మన్' అడుగుజాడల్లోనే నడిచారు అదే విధంగా పై అధికారుల రిపోర్టుల సంపారు

ఇదిలావుండగా రెవెన్యూ ఉద్యోగులు కట్టిన పంట అంచనాలకు తర్వాత సూర్యోదయ సమయంలో తేలిన పంటలు ఎక్కడా పోలికలేదు ఉదాహరణకు సోమవరం, గండగలపాడు, వైరా గ్రామాలకు చెందిన కాలా పట్టాల్యా, వేదుసూరులు మూకుంద రావు, చాన రంగయ్య, చింతకుంటి సుబ్బయ్య మున్నగు రైతుల పంటలు కలిపి మీద విచారణ సందర్భంలో అందజాకు వచ్చిన పంట లోపం కూడ పండలేదు ఇదే విధంగా అంచనాల తర్వాత ఎకరానికి బస్తాకూడా పండని రైతులుకూడా లేకపోలేదు మూకుళ్ళ సందర్భంలో కొన్నింటిని స్వయంగా తిలకించిన రెవెన్యూ ఉద్యోగులు సయితం తమ్మ తమ్మ సాన్నిహిత్యాలు చేతులు కాలిన తర్వాత ఆకులు-పట్టుకున్నట్లు తమ అభ్యర్థనాన్ని ప్రతిపాదిస్తున్నారు ఇదిలా ఉండగా పూర్వపు సగటు పంటలో కాల్గడవకుండ తక్కువ పండితే శిస్తు మాఫీ ఇవ్వాలని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఈ ప్రకటన మేరకు మూడు బస్తాలు పండిన రైతులకు మూడు మాఫీ దొరుకుతుంది కాని అధికారులు దీనిని అమలు జరుపుటలేదు 'డాక్టర్‌మన్' ఫార్ములా ప్రకారం చేసిన నిర్ణయాన్ని సమర్థించే గ్రామాధికారులు శిస్తుల వసూలు చేయబూనుకున్నారు నూర్విళ్ళలో నిరాశకై దిన రైతాంగం చేతిలో చిల్లి గవ్వలేక భార్యల మెడల్లోనివన్నవులనో, లేకపాడికిందకుపులనో పాడిగేదెలనో అమ్మి శిస్తులు చెల్లించాల్సిన దారుణ పరిస్థితి ఏర్పడింది వ్యవసాయం అభివృద్ధి కాకపోవటం ప్రధానమంత్రి మొదలు కాలాలా కాంగ్రెసు నాయకుల వరకూ పత్రికలద్వారా చేసే హితోపదేశాలు తమలో ఎగపక్కుమూడుతున్నట్లుగా వైరా ప్రాజెక్టు రైతులు భావిస్తున్నారు

శిస్తు రెమిమన్లిచ్చి కరువు పరిస్థితులు లేర్పడ కుండా డెవలప్‌మెంటు స్కీం ద్వారాగాని లేక మరే ఇతర మార్గాల ద్వారాగాని ప్రభుత్వం పనులు కల్పించాలని ప్రతి రెండుగ్రామాలను కలిపి వారి ధాన్యం డిపోలు ఏర్పాటు చేయాలి ఇందుకు ప్రభుత్వం పూనుకున్నప్పుడే వ్యవసాయాభివృద్ధి గురించి చేసే ఉపన్యాసాలకు హితోపదేశాలకు విలువ ఉంటుందని ఈ ప్రాంత రైతులు భావిస్తున్నారు

బొగ్గుగని కార్మికులలో ఐక్యత

పెంపొందించుకోవాలని బెల్లంపల్లి సభలో ఉద్బోధ

బెల్లంపల్లి, జనవరి 6

బెల్లంపల్లి బొగ్గుగని కార్మిక సంఘం యాజమాన్యాన ఇటీవల ఇక్కడ ఉరేగింపు, బహిరంగసభ జరిగాయి

సాయంత్రం గాంధీ చౌకలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో, యూనియన్ కార్యదర్శి శ్రీ మనూరస్వామిగారు ఉపన్యసించారు కంపెనీవారు దినదినం కార్మికులపై పెంచిస్తున్న తీవ్ర నిర్బంధవిధానాన్ని ఖండిస్తూ, కార్మికులను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వారు వివరించారు కార్మికులకు ఇప్పుడున్న సౌకర్యాలు కాపాడుకోవాలన్నా, ఇతర న్యాయమైన కోర్కెలకై ఆందోళన సాగించాలన్నా నేడు కార్మికుల్లో వున్న చీలికలు, అనైక్యత రూపుమాపబడాలని, అందుకు కార్మికులంతా అన్ని పక్షాలవారు హృదయపూర్వకంగా కృషి చేయాలని కోరారు

తర్వాతసాధారణ ఎన్నికలగురించి ప్రస్తావిస్తూ, కార్మికులకు కేటాయించే చట్టాలు చేయించుటకు, వాటినిఅమలు జరిపించుటకు నిరంతరం కృషిచేసే కార్మికప్రయోజనాలుగల అభ్యర్థులనే ఎన్నుకోవాలని శ్రీ మనూరస్వామిగారు విజ్ఞప్తి చేశారు

సభలు సమావేశాలు

పాడిలికాలాకా కమ్యూనిస్టు కమిటీ పాడిలిలో ఈ నెల 11 వ తేదీన సమావేశమౌతుంది

• • •

సదరన్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి 16 వ వార్షిక మహాసభ ఈ నెల 27 వ తేదీన రాజమండ్రి ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతుంది

ప్రెస్‌పనివారిఅభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి

మండపేట సెంటరు ప్రెస్‌వర్కర్సు యూనియన్ మహాసభ తీర్మానం

మండపేట, జనవరి 6

తూర్పుగోదావరిజిల్లా మండపేట సెంటరు ప్రెస్‌పనివారల మహాసభ ఇటీవల ఆలమూరులో జరిగింది రాష్ట్రప్రెస్ పనివారలసంఘ నాయకులు శ్రీ బలిశెట్టి అప్పారావుగారు అధ్యక్షత వహించారు రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ యల్ జోగారావుగారు సభను ప్రారంభించారు

శ్రీ జోగారావుగారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకచోట పుట్టిన యూనియన్ దినదినాభివృద్ధి పొందుతూ ఏవిధంగా రాష్ట్రసంఘాలకొస్తున్నదో వివరించారు

తెనాలి, బెజవాడ, గుడివాడ, బందరు, ఏలూరు, రాజమండ్రి మొదలగు ప్రాంతాలలోనుండి వచ్చిన సోదార్థ ప్రతినిధులు తమ సంకేతాలు లయిచ్చారు

అధ్యక్షులు మాట్లాడుతూ చీకటి కోణాలనుంచి మూసపుడు ఏవిధంగా అభివృద్ధి పొందుతూఆస్థిత్వాన్ని ఎలా సంపాదించేడో, విజ్ఞానాన్ని వెదజల్లుతున్న ప్రెస్‌వర్కరు ఎలా కోలాన ఏవిధంగా జాలి చాలక ఎలాక్రుంగిపోతున్నాడో వివరించారు కనీసజీతాలు చట్టాలు, ప్రావిడెంటుఫండు, నిరుద్యోగ భృతి మొదలగు కార్యాలు చేసి ప్రెస్‌కార్మికుల స్థితిని ప్రభుత్వం కాపాడవలసిన అన్నారు.

అనంతరం శ్రీ కాశ్మీ సీతారామరాజుగారు అధ్యక్షులుగాను, శ్రీ యం మారాగారు ప్రధాన కార్యదర్శిగాను గల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

రాజకీయ ఖైదీలకు జనరల్ ఎన్నికల్లో షాల్గొనే అవకాశం

కల్పించాలని విజ్ఞప్తి

మధిర, జనవరి 7

ఖమ్మంజిల్లా మధిరతాలూకా రైతు సంఘసభ్యుడు కార్యదర్శి శ్రీ మూరా పర్షుల జానకిరామయ్య గారిలా ప్రకటిస్తున్నారు

తెలంగాణా రైతు పోరాటములో పాల్గొన్నవారిలో కొంతమంది తీర్చు శిక్షలకు గురిఅయి ఆరేళ్ల జైళ్ళలో బాధ్య అనుభవించుచున్నారు మరి కొందరిపై కేసులు నడుస్తూ వున్నవి ఇట్టివారి సందర్శనకు ఆంధ్ర ప్రజల అవతరణోత్సవ సందర్భమున ప్రభుత్వం విడుదల చేస్తుందని విశాలాంధ్ర ప్రజానీకం ఆశించింది

కాని ప్రజల ఆందోళనను ప్రక్కకు నెట్టి ప్రభుత్వం సంకల్పరహితమైన ఒక చెల్ల దొప్పడ శిక్ష తగ్గించింది ఈ తగ్గింపుకు ఎవరూ కోరలేదు, తగ్గించినందులకు ఎవరూ సంతసించలేదు వీరిని శిక్షించేందుకు ఏ కారణాలు కూడా లేకపోయింటూ కాంతి పరిస్థితులు ఏర్పడినప్పటికీ కాలక్రమేణ ఖైదీలను విడుదల చేయకపోవటం న్యాయసమ్మతమా కాదేదు తెలంగాణా విముక్తమను, ఆంధ్రప్రజల జీవితాలను కాపాడుటయంటే వీరు క్రమించారు

ఫిబ్రవరిలో జరుగుతూ ఎన్నికలు జరుగనున్నాయి. ఇట్టి సమయ మందైనా ఖైదీలందరిని విడుదలచేసి ఎన్నికలలో ప్రజలమధ్యనడవాలి అవకాశమివ్వాలని కోరుకున్నాము

చెంగుమూడు మునిసిపల్ కార్మికుల కరవోలు సమ్మె చేశారు

పంటలు నష్టపడిన కౌలుదార్లకు రెమిషన్లు

వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి

నెల్లూరు, జనవరి 8

అతివృష్టివల్ల, తెగుళ్ళవల్ల పంటలు నష్టపడిన కౌలుదార్లకు రెమిషన్ యిప్పించాలని కోరుతూ కామ్రేడ్ సభ్యులు శ్రీ బస్వాపట్టి శంకరయ్య, శ్రీ వర్ణ వేమయ్యగార్లు క్రింది ప్రకటన చేశారు.

నెల్లూరు జిల్లాలోని మాగాణి పైర్లు పండి కోతకాలము సమీపించుచున్నది. ఈ సంవత్సరము అధికవర్షాలవల్ల చాలవోట్లు పైర్లు కరడ దెబ్బతిన్నాయి

ఇప్పుడు విపరీతముగా పంటకు పురుగుపడి ధాన్యంతయు భూమిపాలగుచున్నది కొన్నివోట్లు యికర మునకు 12 బస్తాలకు జరుగుట 1,2 బస్తాల ధాన్యముకూడ కాలని రైతులు ఆందోళన పడుచున్నారు.

వ్యవసాయశాఖవారు పురుగును చంపుటకు రసాయనపు మందులకూడ సరిగ పనిచేయుటలేదు. రైతులు ప్రభుత్వపు మందులకొరకు ఎగబడుచున్నారు. కాని, ఆ మందులుకూడ సరిగా సప్లయి చేయలేని స్థితిలో యున్నారు. వ్యవసాయశాఖవారు వున్నారు

ఇంతియేగాక, పెట్టి పొలములందున్న కొన్ని వగైరా పైర్లకూడ పురుగువల్ల నష్టపడుతూన్నట్లు పెట్టి కాలాకా రైతులు చెప్పుచున్నారు

కాబట్టి ప్రభుత్వమువారు ఆంధ్రరాష్ట్ర కౌలుదారీ చట్టము యొక్క 8 వ సెక్షన్ క్రింద, పైన్న భూమి మీద వుండగానే, తక్షణము రెవిన్యూ అధికారులు తనిఖీచేసి, పూర్తిగాగాని, కొద్దిగాగాని, రిమిషను కౌలుదార్లకు యిప్పించవలసినదిగా కోరుచున్నాము

ఇంతియేగాక నష్టపడిన రైతులకు మాగాణి, పెట్టిభూములకు శిస్తు రెమిషన్ యిప్పించవలసినదిగాకూడా కోరుచున్నాము

ఆంధ్రరాష్ట్ర కౌలుదారీ చట్టము క్రింద వెంటనే నిబంధనలనిరచయారు చేసి సంవత్సరమునందిగాను, సదరన్ నిబంధనలలో ప్రకటన రేకులు గల భూములకు పైయికోరకు 16 రోజులకుండు దరఖాస్తును దాఖలు చేయవలసినదిగా పట్టింపు సడలింపు చేయవలసినదిగాను కోరుచున్నాము

కౌలుదార్ల యిబ్బందులు

ఏలూరు, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు నిన్న ఇక్కడికి వచ్చిన సందర్భంలో పశ్చిమగోదావరిజిల్లా వ్యవసాయకూలీ సంఘం తరఫున పార్లమెంటు సభ్యులు శ్రీ కొండ్రు సుబ్బారావుగారు కలిసి తమకు మంత్రిగారిని కలుసుకొని క్రింది వివరాలతో నున్న మెమొరాండం సమర్పించారు

గత సంవత్సరము సెప్టెంబరు నెలలోనే ఆంధ్ర ప్రభుత్వం కౌలు దట్టం ప్యాసు భేదీ వస్తుటికి దానిని అమలు జరుపుటకు కాలపరిధి రూల్సు క్రింద రెవిన్యూ అధికారులకు యిచ్చి తరవు సంపదంచుత కౌలుదార్లు దరఖాస్తులు యిచ్చుకొన్నప్పటికీ అధికారులు కనుకేకేసుకొనుటలేదు దట్టం వచ్చినదగ్గ ధనంతో ధూపాస్యములు కాకుండ పాడుకేసుకున్నారని పోలీసు పద్దతులతో దౌర్జన్యంగా తమపులు నూర్చుకోపోవుచున్నారు కొన్నిచోట్ల నూర్చినప్పటికీ రైతులు కొద్దిగా ధాన్యం ధూపాస్యములు తీసుకపోవుచున్నారు. ఏలూరు కాలాకాలా కైకరం, పూర్ణ, చంద్రమంటు, గుండుగొలను, కొమరవోలు గ్రామములో పైన చెప్పిన విధముగా జరిగినది

పట్టే సంవత్సరము ఇక్కడ ధూపములయి వ్యవసాయం యిప్పటినుంచే ధూపాస్యముల ధూపములను స్వాధీన పర్చుకుంటున్నారు రూల్సు పస్తాయికి పుద్దేశమంతో కౌలుదార్లు ధరఖాస్తులు పెట్టుకొని తమపులు నూర్చుకుంటా యెడుకు చూస్తున్నారని, వెంటనే రెవిన్యూ అధికారులకు రూల్సుప్రకారం పనిచేసి, ఆలస్యంచిన ధూపాస్యముల దౌర్జన్యాలు మితిమీరి కౌలుదార్లకు తీరని అపకారం జరుగుతుందని పై మెమొరాండంలో వివరించారు

దానిపై మంత్రిగారు ధూపసంస్కరణ సమస్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారే చూస్తున్నారని రూల్సు లోపలరాలో సంప్రదాయమని సమాధానం చెప్పారు

జోహార్లు

పాలకొల్లు, జనవరి 6

నర్సాపురంతాలూకా యలమంచిలిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ మల్లుల నారాయణగారు టైఫాయిడ్ జ్వరంతో బాధపడి ఈ నెల 1 వ తేదీన మరణించారు మృతునికి జోహార్లర్పించుతూ వారికుటుంబానికి సానుభూతి తెల్పుతూ గ్రామకమ్యూనిస్టుకమిటీ ఒక ప్రకటన చేసింది.

తెమ్మిలు

పురైతో పుట్టిన బుద్ధి

మహాశయా!

కృష్ణాజిల్లా పెదరమిల్లిలో ప్రభుత్వాంధ్ర హిందూ ఎలిమెంటరీ స్కూలు జరిగిన సంగతి ఉపాధ్యాయులు పనిచేయుచున్నారు స్కూలు మేనేజరు డాక్టరు శ్రీ ఎస్ మల్లిఖార్జునరావుగారు టీచర్సుకు గవర్నమెంటు జీతమాగాక తాను కొంత అదనంగా ఇచ్చి పోషించి, పాఠశాల అభివృద్ధికి పాటుపడుచున్నారు

ఇంకొకరకం ఈ స్కూలు ఎలాంటి రెండు రిమార్కులు లేకుండా నడుచుచున్నది 1956 సంవత్సరం జూన్ నుండి ప్రతి నెల సరాసరి హాజరు 65 కు, పైగా వచ్చుచున్నది అకస్మాత్తు తనిఖీలో హాజరు 50, 61, 54 వరకున్నది అయినప్పటికి గుడివాడ స్కూల్సు ఇనస్పెక్టరు శ్రీ టి. కోటిరెడ్డిగారు తమ పెట్టు బాధలను జిల్లా విద్యాశాఖాధికారులకు తెలియపర్చారను కక్షితో పాఠశాల అభివృద్ధిని తెలుపు పత్రం తగ్గించివేయుటకు, ఈ పాఠశాలలో పున్న మూడవ టీచరును తీసివెయ్యమని హాజరు చూలదని అట్టిలను నుండి జీతము నిలుపుదల చేశారు

డిసెంబరు నెలవరకు మాస్టరు టీచర్లకు 50 సరాసరి హాజరున్న జీతమిమ్మని పత్రికలు పుట్టినప్పటి అంతకుపైగా 65 పున్నను టీచరును తగ్గించమనుట, జీతము ఆపుచేయుట ఏ రూలు ప్రకారము జరిగింది! క్రోధముతో జేసినపని అని భావించవలసి వచ్చుచున్నది ఇంకేగాక సాలుసరి పరీక్షనూడా తెలుపకుండా అకస్మాత్తుగా జరిపియున్నారు దీని గురించి పై అధికారులకు రిపోర్టు చెయ్యబడింది

న్యాయ-చట్ట విరుద్ధంగా ప్రవర్తించు వీరు ఫైనలు గ్రాంటులో కూడ జీతమురాకుండా చేస్తారని ఉపాధ్యాయులు భయపడుచున్నారు అట్లుగాక నిలుపుదలచేసిన జీతములన్నియు ఫైనలులో యిప్పించగోరుచున్నాము

ఇదివరకే శ్రీ ఇనస్పెక్టరుగారు పెట్టు బాధలను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చియున్నాము పాఠశాలను విడ్డుకొని కలసి మెలసి పని చేయుటకు బదులు ఉపాధ్యాయులను కష్టములు పెట్టుటవడం బాధకరంగా వీరి నుండి రక్షణ కల్గించి ముందిట్టిబాధలు రాకుండా తమను కాపాడ్డం చేయుమని ప్రభుత్వము నను కోరుచున్నాము

గుడిసేవ జ్వాహాన్నేశ్వరరావు,
కార్యదర్శి, గుడివాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం,
జమీందింటుక్రద

పోలీసుల అనుచితచర్య

మహాశయా!

విజయవాడ తాలూకా గణపవరం గ్రామానికి 6 వ తేదీ అర్ధరాత్రి మైలవరం పోలీసుస్టేషనుకు చెందిన కొందరు, నైజాం ఇలాకా పోలీసులు కొందరు మొత్తం పదిమంది కలిసి గ్రామం మెలుకల లారీ ఆపి, బొజ్జగాని వీరాస్వామి మహమదు కరకయ్య గారిని లారీలో ఎక్కించుకొని తీసుకెళ్ళినారు ఈ విషయం గ్రామంలోని రైతులకుగాని, గ్రామాధికారులకుగాని తెలియనీయలేదు కరకయ్య కుటుంబీకులను గ్రామములోనికి రానుకూడా నిర్బంధించి కరకయ్యను రహస్యంగా తీసుకపోయినారు ఇట్టి అమానుష చర్యను చూస్తుంటే ఏమి ఘోరం జరుగుతుందోనని అతని కుటుంబము వారు గాబరాపడుచున్నారు

ఈ కరకయ్య మా గ్రామములో యజమానుల పొలము కలిగి కూలీలాలీ చేసుకుంటూ జీవించే ఎకరములకొద్దుడు ఇతను 4 వ ఫారం వరకు చదువుకున్నాడు లోగడ ఎట్టి నేరములూ చేసి యుండలేదు

కరకయ్యగారు ఎచ్చట వున్నది తెలిసి భయపడుచున్న అతని కుటుంబము వారి భీతిని పోగొట్టుమని పోలీసు వారిని కోరుచున్నాను కరకయ్య మీద ఏమైనా నేరమున్నచో చట్టరీత్యా విచారణ చేయవలసినదిగాని ఇట్టి అక్రమానికి తలపడటం మంచిదికాదని ప్రభుత్వమువారిని కోరుచున్నాను

ఇట్లు,
గుంటక నారాయణరెడ్డి,
గణపవరం

మధిర తాలూకా ఆయుర్వేద యూనియన్

మహాశయా!

1956 సంవత్సర 'ఆయుర్వేద' సంచికలో శ్రీ పోలా రామలు ఇచ్చిన ప్రకటన ఆయుర్వేద యూనియన్‌పై దుష్ప్రచారం చేసేందుకు ఉద్దేశించబడినట్లు బోధపడుతున్నది హైదరాబాదు కేంద్ర ఆయుర్వేద యూనియన్ అనుమతితో 16-9-56 వ తేదీన కర్నూలులో జరిగిన యూనియన్ మహాసభ, సంఘం నిధి ప్రయోజనం ప్రయత్నించి సందర్భ శ్రీ రామలుగారి, ఆయన వలో మరో ఇద్దరి సభ్యత్వాలను రద్దు చేసింది. తదాది శ్రీరాములు యూనియన్‌పై దుష్ప్రచారానికి పూనుకున్నారు వీరి ప్రకటనలకు ఏ మాత్రము విలువ ఇవ్వకలదని ఆయుర్వేద వైద్యులను, అభిమానులను కోరుతున్నాను

ఇట్లు,
వై ప్రకాశరావు,
అధ్యక్షుడు
ఖమ్మం జిల్లా ఆయుర్వేద సంఘం

ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

ఫస్ట్ ఎం బి, బి ఎస్

వాల్తేరు, జనవరి 8

1957 జనవరి, 56 డిసెంబరు మాసాలలో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫస్ట్ ఎం బి, బి ఎస్ పరీక్షలకు హాజరైన వారిలో క్రింది నెంబర్లు గలవారు ఉత్తీర్ణులైనారు

పార్టు 1. కెమిస్ట్రీ

1 2 3 6 9 10 12 13 14 15 16 17 18 19 22 25 29 30 32 33 34 35 39 40 41 42 43 46 49 53 56 58 60 61 62 63 66 68 69 70 71 73 74 75 76 77 79 82 83 84 85 86 87 89 90 93 94 98 100 101 103 104 105 107 108 109 191 192 198 197 199 202 203 204 205 211 212 213 214 215 216 218 219 221 227 231 234 235 236 243 244 246 248 249 251 254 255 257 258 259 264 265 266 267 269 269 270 272 278 275 278 279 281 282 287 289 289 291 292 293 294 296 297 299 299 300 301 303 304 305 306 307 308 309

క్రింది నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి

4 7 8 20 21 28 24 28 31 36 37 38 44 47 50 55 57 64 67 72 80 81 88 91 92 95 97 99 109 206 207 210 224 225 226 228 252 233 239 256 277 280 283 295

ఎం. డి. డిగ్రీ

బ్రాంచి 1 - మెడిసిన్ ట్రాక్టికల్ మెడిసిన్‌తోసహా 763 మాత్రమే

758 762 765 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి

బ్రాంచి 2 ఎ - పాథాలజీ బాక్టీరియాలజీతోసహా 770 771

769 772 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి

బ్రాంచి 2 బి - బాక్టీరియాలజీ పాథాలజీతోసహా లేదు

678 నెంబరు ఫలితం తరువాత ప్రకటించబడుతుంది

బ్రాంచి 3 - ఆబ్‌స్టెట్రిక్ మెడిసిన్ అండ్ డిసీజెస్ ఆఫ్ వుమెన్ ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి

నరసాలోని గేర్నమెంటు విశ్వవిద్యాలయంవారు శ్రీమతి విజయలక్ష్మి కండిట్‌కు డాక్టర్ ఆఫ్ లా గౌరవపట్టం ఇస్తారు

హిందీ పరీక్షల తేదీలలో మార్పు

మద్రాసు, జనవరి 6

జనరల్ ఎన్నికలవల్ల హిందీ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలు 1957 ఫిబ్రవరి 17 వ తేదీన, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు ఫిబ్రవరి 16 వ తేదీన నిర్వహించబడుతాయని దక్షిణ భారత హిందీప్రచారసభ పరీక్షా కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శుల ఒక ప్రకటనలో తెలియజేశారు.

టెండరు నోటీసు

ఆచంట గ్రామపంచాయితీ

ఆచంట పంచాయితీ తాలూకా దూడలకు 1957 58 సంవత్సర మేత సప్లయిచేయుటకుగాను ది 25-1-1957 తేదీ ఉదయం 11 గంటల నుండి సాయంకాలము 4 గం 4 వరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి కలవగాని, వారి అనుమతి పొందినవారి కలవగాని, సీలుచేసిన టెండర్లు తీసికొనబడు టెండరు వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 11 గంటల నుండి సాయంకాలము 5 గంటలవరకు పంచాయితీ ఆఫీసు నందు పొందవచ్చును

(సం) ఎ సాంబశివరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఆచంట పంచాయితీ,
ఆచంట, 7-1-1957

తెనాలి మునిసిపాలిటీ

ఫారం నెం 13 రు.

(డ్రాఫ్టుస్కీము పబ్లికేషన్ నోటీసు

(మద్రాసు లోకల్ ఫండ్ కూజ్యులోని 43 వ రూలు క్రింద)

ఈ మునిసిపాలిటీ సుదీర్ఘకాలపడిన మెమ్యూలు దాళాలు భూమికి మునిసిపల్ కౌన్సిల్ జారీ తయారు చేయబడిన డ్రాఫ్టు స్కీము మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుపై 8-2-1957న తేదీన ప్రచురించబడినదని ఇందుమూలముగా తెలియజేయుచున్నది

2 మునిసిపల్ ఆఫీసుపద్ద ఆఫీసు పనివేళలు కాలములో స్కీము సాంతము, పటము అనుబంధములతో పరిశీలించుటకు ఉచితముగా పరిశీలించవచ్చును ఈ క్రింది వివరించబడిన ధరలకు స్కీముయొక్కయు, పటముయొక్కయు ప్రతులు మునిసిపల్ ఆఫీసులో పెట్టుకు దొరకును

	రు.	అ	పై.
స్కీముకటము 2తోసహా	20	0	0
పటము 2	10	0	0

3 డ్రాఫ్టుస్కీమువల్ల కష్టనష్టములు కలిగినవారు రెవరెండా అందుకు సంబంధించిన అభ్యంతరములను గానీ సూచనలనుగాని ప్రాంతములకు మునిసిపల్ కార్యనిర్వహణాధికారికి 20-2-1957 తేదీలోగా సంపుకొనవచ్చును

షెడ్యూలు

తూర్పు పెద్దాపురం రోడ్డు,
పిల్లలమర్రివారి వీధి
దక్షిణం అంజనేయపంతుల రోడ్డు,
పడమర నిజాంపట్నం, తూర్పుపాల్వ
ఉత్తరం పాలాద్రి కాలవ

సం॥ పి. నాగభూషణం వార్డు సభ్యులు, 8-12 1956

చదవండి!

నృత్యరేఖ
శ్రీ నటరాజ రామకృష్ణ 108 పేజీలు 1-4-0

ఉదయ కిరణాలు (నవల)
శ్రీ పోతుకూచి సాంబశివరావు 250 పేజీలు 3-0-0

మనోవికాసానికి మేటిబాట
(కళ, సాహితి, విజ్ఞానశాస్త్ర రంగాలలో వైజ్ఞానికమ్యానిస్టుపార్టీ విధానం) 62 పేజీలు 0-12-0

ఈనాడు రద్దుచట్టాలు
శ్రీ వై. వి కృష్ణారావు 62 పేజీలు 0-4-0

గోదావరిలోయ ప్రాజెక్టు
శ్రీ వై వి కృష్ణారావు 0-1-0

(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2
పీపుల్స్ బుక్ హౌస్, హైదరాబాద్.

PPY 24-TEL

'నా గొంతుక బాగా పుండు పడినందున నేనుమ్రింగలేక పోయాను'

కాని పెప్స్

ఉపశమనం కలిగించి పుండును మాన్పినవి



పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధాకరమయిన వివారకపారములు కలవి మీరు పెప్సును తప్పరించునపుడు ఈ

అమెరికా తీర్మానం ప్రయోజనకారికాదు

కొరియాపై చర్చలో ఐ.రా.సలో భారత ప్రతినిధి హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 7

ఎన్నికలలో పర్యవేక్షణ చేసే దేశాల విషయంలో ఉభయులూ అంగీకరించినప్పుడే తప్ప కొరియాలో ఎన్నికలు సాధ్యంకాదని ఐ.రా.స జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో భారత ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉపన్యసించారు.

కొరియా యుద్ధవైరీల సమస్యపై భారతప్రభుత్వ నిర్దేశము ఆయన ఐ.రా.సకు అందజేశారు.

అంతర్జాతీయ రాజకీయసంఘం సమావేశంలో దక్షిణకొరియా ప్రతినిధి జాన్ టాక్ యూ చాంగ్ యాంగ్ ప్రసంగిస్తూ ఉత్తరకొరియాలోకేంద్రీకరణపద్ధతి పైనకన్నా కమ్యూనిస్టులచేత రద్దు చేయబడడమో చేయకుండా దక్షిణ కొరియా ఆత్మరక్షణకు దర్యాప్తు తీసుకొనేందుకు అనుమతించడమో చేయాలని అన్నాడు.

ఉత్తర దక్షిణ కొరియాలను విడదీసే రేఖ అక్షాంశరేఖ మీదుగా వెళ్ళియ్యాలనీ, ఉత్తర కొరియానుంచి చైనా సేనలను వంపెయ్యాలనీ, ఐ.రా.స పర్యవేక్షణక్రింద ఉత్తర కొరియాలో ఎన్నికలు జరిపించాలనీ చార్టర్ యూ కోరాడు.

యుద్ధ విరమణ ఒప్పందం మీద తమ ప్రభుత్వం సంతకం పెట్టలేదనీ, దాని రద్దుచేయాలనీ అనుకోలేదు.

యుద్ధ విరమణ ఒప్పందాన్ని ధిక్కరించి ఉత్తరకొరియా ప్రభుత్వం చైనా సైనికశక్తిని కూడుకొంటున్నదన్నాడు.

ఉత్తర కొరియాలో భూతల సైన్యాన్ని మూడికి 62 వంతులు, వాయుసేనలాన్ని మూడింతలు పెంచినట్లు తనవద్ద సమాచారం ఉందన్నాడు.

యుద్ధ విరమణకాలికి ఉత్తర కొరియాకు విమానాలుగాని, విమానాశ్రయాలుగాని లేవనీ, అయితే ఈనాడు 38 విమానాశ్రయాలూ, 770 విమానాలూ కారిపడ్డభున్నాయనీ, దానిలో 427 జెట్ విమానాలూ, 91 జెట్ ఫైటర్లూనని ఆయనఅన్నాడు.

దక్షిణ కొరియా తన సైన్యాలను తగ్గించడంతోనే రెండు భాగాలమధ్య సైనికబలంలో తేడా ఏర్పడిందనీ దాని కలవ కొరియారిపబ్లికపట్ల ప్రమాదం మాట అటుంచి, అసలు ప్రపంచ శాంతికే ప్రమాదం ఏర్పడిందనీ ఆయన అన్నాడు.

కొరియా యుద్ధ వైరీల సమస్యపై భారత ప్రభుత్వ నిర్దేశము ప్రకారం మాట్లాడుతూ శ్రీ మీనన్ ఇలా అన్నాడు.

"యుద్ధవిరమణ అనంతరం మొత్తం 88 మంది యుద్ధవైరీలను ఇండియా తెచ్చాం. వారిలో యిద్దరు చైనాకు, అనుసుయ ఉత్తర కొరియాకు, 55మంది రెడ్ చైనాకు వెళ్ళారు. మిగిలిన వారిలో 9 మంది స్వేచ్ఛలో బతకాలనుకున్నారు. 6 మంది ఆస్ట్రేలియా బతకాలనుకున్నారు. 5 మంది భారతదేశంలోనే ఉంటామన్నారు.

"మా అభిప్రాయంలో కొరియా సమస్యను గురించి అమెరికా తెచ్చిన తీర్మానం ప్రయోజన కారికాదు.

"దానిని గురించి సంప్రదింపులేవీ జరగలేదు. మా అభిప్రాయాన్ని ఆ తీర్మానంలో జతపరచడానికి అవకాశం ఉంటుందేమోనని మేము ప్రయత్నించాం. అది సాధ్యమయిందికాదు. ఇంత తీర్మానానికి సవరణలు తేవాలి కైనమన్యాలు లేకుండేటందుకై అవని తేయడమయిపోలేదు.

"కొరియా అంతటా ఎన్నికలను పర్యవేక్షించి నిష్పక్షపాత ఇవ్వకలు పింపిగా ఐ.రా.స పర్యవేక్షక సంఘాన్ని అమెరికా తీర్మానంలో కోయడమైంది.

"తీర్మానపు ఐ.రా.స ఉద్దేశ్యమూ వెరవేరదు కొరియా ఐక్యతా సాధ్యం కాదు.

"పర్యవేక్షణ అనేది అవసరమే కాని, అ పనికి నియమించబడబోయే కేంద్ర ఉభయులూ అంగీకార యోగ్యంగా ఉండాలి. లేకపోతే ఎన్నికలజరపడం సాధ్యంకాదు.

అ దేశంలో ఐక్యతాభావాన్ని కలిగించడం మన కర్తవ్యం. ఉత్తర, దక్షిణ కొరియాలు కొన్ని పెద్ద కార్యాలు రాజీకు రాదంలో పొత్తులుగా ప్రయోగపడటంతన దక్షిణ కొరియా భవిష్యత్తు నిర్ణయం కాబోదు.

"కొరియా యుద్ధంవలన ఆసియా విభజించ బడలేదు. ఉత్తర కొరియాను జయించడం కోసం ఐ.రా.స యుద్ధం చెయ్యలేదు కొరియా రిపబ్లిక (దక్షిణ కొరియా) తప్ప దేశాన్ని బలవంతంగా ఐక్య పరచాలనే భావాన్నింతకు పరక ఎవ్వరూ వ్యక్తపరచ లేదు శాంతిపద్ధతులపై దేశాన్ని ఐక్యపరచాలనే ఐ.రా.స ఎప్పుడూ చెపుతుంది" అని శ్రీ మీనన్ అన్నాడు.

కొరియాపై అమెరికా తీర్మానం

రాజకీయకమిటీ ఆమోదం

న్యూయార్క్, జనవరి 8

ఉత్తర, దక్షిణ కొరియాల్లో "ఐ.రా.స అజమాయిషీక్రింద స్వేచ్ఛా ఎన్నికలు జరగాలనే" అమెరికా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐ.రా.స రాజకీయ ఉపసంఘం ఈనెల రాత్రి 57-8 ఓట్లతో ఆమోదించింది. పదమూడుదేశాల ప్రతినిధుల ఓటింగులో పాల్గొనలేదు.

కొరియా ఏకీకరణ, పునర్నిర్మాణ సంఘం ఈ ఎన్నికలను పరిశీలించి, నివేదిక సమర్పించాలనీ, ఇదివరలో జరిగిన ఐ.రా.స. తీర్మానాలను అనుసరించి తన కార్యకలాపాలను కొనసాగించాలనికూడా ఈ తీర్మానం కూడిస్తూ ఉంది.

సోవియట్, తదితర ఎనిమిది కమ్యూనిస్టు దేశాల వ్యతిరేకంగా ఓటు వేశాయి.

భారత, యుగోస్లావియా, ఈజిప్ట్, ఆఫ్ఘనిస్తాన్, బర్మా, ఇరాన్, ఫిన్లండు, ఇండోనేషియా, జోర్డాన్, సౌదీ అరేబియా, సూడాన్, సిరియా, యెమెన్ దేశాల ప్రతినిధులు ఓటింగులో పాల్గొనలేదు.

కొరియా యుద్ధ వైరీల సమస్యపై పరిష్కారంలో ఎంతో తోడ్పడ్డవి భారత, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలకు పృథక్కత తెలుపుకూ ఈ వ్యాసాలు, అల్ సాల్వెడార్, కెనిలా దేశాలు కలిసి ప్రతిపాదించిన ఒక తీర్మానం 69 ఓట్లతో నెగ్గింది. తొమ్మిది దేశాలు ఓటింగులో పాల్గొనలేదు.

కొరియాపై మూడు రోజులుగా సాగిన చర్చ నేటితో ముగిసింది.

కొరియా ఐక్యతకై సోవియట్ సూచన

న్యూయార్క్, జనవరి 8

కొరియా విభజించబడిన కొరియాను సమైక్యపరచాలంటే ఉత్తర దక్షిణ కొరియాల మధ్య సంబంధాల దృఢపరచడం ఒక్కటే మార్గమని నేడు సోవియట్ ప్రతినిధి ఐ.రా.స రాజకీయ సంఘం సమావేశంలో ప్రసంగించారు.

నేడు ఐ.రా.స రాజకీయ సంఘం అమెరికా తీర్మానాన్ని చర్చకు తీసుకొన్నప్పుడు సోవియట్ ప్రతినిధి మరావ్కిన్ ఇల్లా అన్నాడు.

"కొరియా సమస్యను కొరియనులే పరిష్కరించుకోవాలి. పరాయివారి కోర్కెం లేకపోతే ఆ విషయం వారే చూచుకోగలరు.

"కొరియా రెండు ప్రాంతాల మధ్య రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను క్రమంగా బలపరచుకొంటే ఈ సమస్య పరిష్కారం అవుతుంది"

ఈ విషయంలో ఉత్తరకొరియా ఇంతవరకు చేసిన ప్రతిపాదనలనుచెప్పి, వాటన్నింటినీ దక్షిణ కొరియా ప్రభుత్వంత్రోసి పుచ్చిందని మరావ్కిన్ అన్నాడు.

ఒక ప్రాంతంలోని ప్రభుత్వాన్ని మరొక ప్రాంతంపై బలప్రయోగంతో దుద్దడానికి ప్రయత్నిస్తే సమస్య పరిష్కారం కాలేదని మరావ్కిన్ అన్నాడు.

"సమస్య పరిష్కారానికి ఉన్నది ఒక్కటే మార్గం. ఉభయప్రాంతాల మధ్య ప్రత్యక్ష సత్సంబంధాల నేర్పరచి, ఇప్పుడున్న యుద్ధ విరమణ ఒప్పందాన్ని సుస్థిర శాంతి సంధిగా మార్చడం ఒక్కటే ఇందుకు మార్గం" అని ఆయన అన్నాడు.

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఆర్థిక సంబంధాలు నేర్పడడం కొరియా అంతటా శాంతియుత అభివృద్ధికి అత్యావశ్యకమనేది మనవిచేయబడుతున్నాడు.

"ఈ ఆర్థిక సంబంధాలు నేర్పడినట్లయితే దేశ ఏకీకరణకు ఒక ప్రాతిపదిక ఏర్పడినట్లవుతుంది. అందులో మా, ఏలాంటి నిబంధనలకు అవకాశాలు లేకుండా ఉండేవిధంగా ఈ ఏకీకరణ సాధ్యంకాగల పరిస్థితి తప్పకుండా ఏర్పడుతుంది" అని అన్నాడు.

అమెరికా ప్రతిపాదనను ఖండిస్తూ, లోకక్ష బలప్రయోగంతో సాధించుకోలేని తన ఆశయాలను అమెరికా ఇప్పుడు ఈ విధంగా సాధించుకోజూస్తున్నదని అన్నాడు ఈతీర్మానాన్ని సోవియట్ వ్యతిరేకిస్తుందన్నాడు.

న్యూజిలాండ్ ప్రతినిధి సర్ లెస్లీ మన్రో మాట్లాడుతూ, సోవియట్ వాదన పొరపాటే అన్నాడు. కొరియా సమస్యను కొరియాప్రజలే పరిష్కరించుకోవాలన్నమాట నిజమేకాని, అంతమాత్రంచేత ఇతర విధాల పరిష్కారం ఉండకూడదనేమీ లేదన్నాడు. కొరియా దేశమంతటా ఐ.రా.స అజమాయిషీక్రింద ఎన్నికలు జరగాలని ఐ.రా.స పట్టుబట్టుతూ ఉండడమే, కొరియా ఏకీకరణ కీప్పుడు ప్రతిబంధకంగా ఉందని కమ్యూనిస్టులు చేస్తున్న వాదన పొరపాటు వాదన అన్నాడు

నిజమయిన స్వేచ్ఛా ఎన్నికలకు కమ్యూనిస్టుపక్షం ఒప్పుకోవడంలేదని ఆరోపించాడు. అందువల్లనే కొరియా ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతున్నదన్నాడు.

జర్మనీ, కొరియా, ఇండోచైనా దేశాల్లో ఇప్పుడున్న విభజనకు బాధ్యత అంతా కమ్యూనిస్టులదే అని కూడా ఆయన ఆరోపించాడు.

ఉన్నమాటంటే ఉలుకు....

వాషింగ్టన్, జనవరి 8

ప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల కమిటీలో నిన్న డల్లెస్ పుచ్ఛకీంచి నప్పుడు "నేకస్ పుట్టక్ అనే రిపబ్లికన్ ఆధ్యుడు ఒక ప్రశ్న వేస్తూ మధ్య ప్రాచ్యంలో ప్రవేశించినందుకై బ్రిటన్, ఫ్రాన్సులను విమర్శించిన అమెరికా, తాను మధ్యప్రాచ్యానికి సైన్యాలు పంపడాన్ని ఎలాసమర్థించుకుంటుంది అని అడిగాడు

ఆ ప్రశ్నతో డల్లెస్‌కు ఆగ్రహం కల్గింది. బ్రిటన్, ఫ్రాన్సులలో కొందరి ప్రశ్న వేయబడ్డప్పుడంటూ డల్లెస్ ఇల్లా అన్నాడు.

"రండింటికీ పోలిక లేదా? లేదా? రాత్రికి పగలుకీ వున్నంత లేదా? ఒక దేశంమీద బాంబులు వేయడానికీ, బాంబులు వేస్తున్నాడు పొరుగు రమ్మంటే వెళ్ళడానికీ ఉన్నంత లేదా? "

మధ్యప్రాచ్యంలో అధికారప్రాబల్య శూన్యతను తీర్చడానికై అమెరికా ఈ సభకు వేయలేదనీ, అక్కడి దేశాలకు సహాయం ఇవ్వడానికే ఈ సభకనీ డల్లెస్ ఆ సమావేశంలో ఒత్తి చెప్పాడు.

సోవియట్ నాయకులతో చౌ-ఎన్-లైసంప్రదింపులు

మాస్కో, జనవరి 8

నేడిక్కడ క్రెమ్లిన్‌లో చైనా ప్రధాని చౌ ఎన్-లై సోవియట్ కమ్యూనిస్టు నాయకులతో సంప్రదింపులు ప్రారంభించారు.

అంతకుపూర్వం చైనా ప్రధాని బాయుకోవ్వాద తప్పిన చైనా ప్రతినిధి వర్గాన్ని సోవియట్ ప్రధానిబుల్గానిన్ కలుసుకొన్నాడు

అధ్యక్షుడు కొరోషిలోవ్‌కూడా చౌ ఎన్ లైని, తదితరుల్ని కలుసుకొన్నారు.

ఆ సమావేశాలలో సోవియట్ విదేశాంగమంత్రి షెపిలోవ్ కూడా పాల్గొన్నాడు.

బ్రిటన్‌చే ఈజిప్ట్ నూనె దొంగతనం

కైరో, జనవరి 8

సీనాయ్ ద్వీపకల్పంలోని ఈజిప్ట్ క్రూడాయిల్‌ను బ్రిటిష్ అపహరిస్తున్నదని ఈ ఈజిప్ట్ పత్రిక అల్ అహ్రామ్ నేడు ఆరోపించింది.

జనవరి 1 నుంచి ఇజ్రాయిలు సీనాయినుంచి మూకను అపహరించి ఎల్వాకేవుకు చేరుస్తుందనీ, అక్కడి నుంచి బ్రిటిష్ ఏడెన్‌లోని మూకను కుక్కి కర్మాగారాలకు చేరుస్తుందనీ ఆ పత్రిక వ్రాసింది.

మైసూరులో కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

చాలా పక్షపాతంతో తయారు చేయబడిందని శ్రీ హనుమంతయ్య వివర్ణ

బెంగుళూరు, జనవరి 8

నేటి ఎన్నికలకు మైసూరులో కాంగ్రెసు అభ్యర్థులను నియమించిన పద్ధతిని మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ హనుమంతయ్య ప్రసంగిస్తూ నేడు మైసూరు కాంగ్రెసులో ఇంతకు మునెన్నడూ లేనంతటి విశ్వాసరాహిత్యం కలదని అన్నాడు

ఇక అసెంబ్లీ మూసంలో కాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నికకు సంబంధించిన తమకు వోటు చేసిన ఒక్క కాసనసభ్యునికి కూడా తమపార్టీ కాంగ్రెసు టికెట్టు యివ్వబడలేదని

కాంగ్రెసు టికెట్లను పంచిపెట్టడం ద్వారా మంత్రివర్గంయొక్క అశక్తిత్వాన్ని కాపాడుకోడం సాధ్యం కాదని ఆయన హెచ్చరిక చేశాడు.

ఈ సమావేశాన్ని శ్రీ యస్. కరియప్ప ఏర్పాటుచేశారు. సమావేశానికి శ్రీ పి. ఆర్. రామయ్య అధ్యక్షత వహించారు. వీరిద్దరూ ప్రస్తుతం కానసభ్యులే. కాని వీరిద్దరికీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్టు నిరాకరించబడింది.

సమావేశంలో ప్రసంగించిన పలువురు సభ్యులు మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ యస్. నెన్నయ్యను తీవ్రంగా విమర్శించారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీనాయకుడుగా శ్రీ కట్జూ ఎన్నిక

భోపాల్, జనవరి 8

మధ్యప్రదేశ్ శాసన సభలోని కాంగ్రెసుపార్టీ నేడిక్కడ సమావేశమై కేంద్రరక్షణ శాఖ మంత్రి డాక్టర్ కట్జూను పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

పార్టీ సమావేశానికి పోటు శాసనసభ్యుడు డాక్టర్ కట్జూ అనివార్య కారణాలవలన నేడు భోపాల్‌కు వేంచేశారు.

ఒక పక్షం రోజుల్లో డాక్టర్ కట్జూ భోపాల్ వేసుకోగలరని తెలుస్తోంది. ఆయన తర్వాత కరమూ శ్రీ మిశ్రాలు పార్టీ నాయకులుగా వ్యవహరించాలని పార్టీ సమావేశంలో నిర్ణయించారు.

సుప్రీంకోర్టుకు కొత్త న్యాయమూర్తులు

రాష్ట్రపతిచే నియామకం

న్యూఢిల్లీ, జనవరి 8

పంజాబు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ లాల్ కపూర్, బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ప్రహ్లాద బాలాచార్య, గంగేంద్రగడ్కర్ గార్లను రాష్ట్రపతి సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించినట్లు నేడు దేశ వ్యవహారాల మంత్రిత్వశాఖనుండి ఒక ప్రకటన వెలువడింది.

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానం

ఐ.రా.స ప్రత్యేక రాజకీయ సంఘంలో విమర్శలు

న్యూయార్క్, జనవరి 8

దక్షిణాఫ్రికా భారతీయుల విషయంలో చూపుతున్న విచక్షణ ధోరణిమీద ఐ.రా.స జనరల్ అసెంబ్లీ ప్రత్యేక రాజకీయసంఘం నేడు చర్చను ప్రారంభించింది. దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానాన్ని విమర్శిస్తూ మెక్సికో, సోవియట్‌యూనియన్, ఈజిప్ట్, ఇరాన్, సూడాన్‌ల ప్రతినిధులు ప్రసంగించారు.

మెక్సికో ప్రతినిధి జాతియాసో జాబ్లాంగ్‌రిజాన్ న్యూయార్క్ టైమ్సు ప్రాసిన ఒక వ్యాసాన్ని చదివి వినిపించి, తన ప్రభుత్వం అభిప్రాయాలు కూడా అదేనని చెప్పారు. విదేశీయులు దక్షిణాఫ్రికా పరిస్థితులను చూస్తే భయపడుతూ విచారపడుతూ వుండారని ఆ పత్రిక వ్రాసింది. జాతి విచక్షణ విధానం భయంకరమనీ, దక్షిణాఫ్రికా కాలాన్ని వెనక్కి నడపజూస్తుందనీ వ్రాసింది

దక్షిణాఫ్రికా తన కట్టుబాటులకింద రాదనే భూమిలో మెక్సికో ప్రతినిధి లింతవరకు ఈ సమస్యను గురించి చూడాలేదనీ, దక్షిణాఫ్రికాలోని భారతీయుల సమస్య హాస్యంగానే పరిష్కారం కాకపోవడం భావించాడని ఆయన అన్నాడు.

సోవియట్ ప్రతినిధి జరూబిన్ ప్రసంగిస్తూ ఐ.రా.స తీర్మానాలన్నింటినీ దక్షిణాఫ్రికా నిరాకరిస్తూ రావడంచేత ఈ పద్ధతుంచీ దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య పరిష్కారం కాకుండానే తుండిపోయిందన్నాడు.

"చర్చలలో పాల్గొనాలనే సూచన లన్నింటినీ దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరిస్తుంది. అక్కడి భారతీయుల పరిస్థితి అంకురంతక దినదినమూ దిగజారుతూంది. ఇప్పుడు ఇక్కడ చాలమంది ఇళ్ళలోంచి గెంటేశారు ప్రధాన పారిశ్రామిక కేంద్రాలలోనూ, నగరమధ్యంలోనూ తుడిచిపెడదామన్నారు. విచక్షణ చర్యలను దక్షిణాఫ్రికా మరింత తీవ్రంచేసింది అటువంటి చర్యలను సహించరాదనీ, అది ఐ.రా.స సూత్రాలకే విరుద్ధమనీ మా ప్రభుత్వం భావిస్తుంది."

ఈజిప్ట్ ప్రతినిధి అబ్దుల్ అజీజ్ మహ్మద్ తలాత్ ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో భారతీయులస్థితి మరీ దిగజారుతూనే వుందన్నాడు. అనేక మందిని ఇళ్ళల్లోంచి తోసగొట్టారనీ, ప్రధానమయిన పారిశ్రామిక కాలనీల్లో కేంద్రాలలో నివసించకుండా తరిమివేశారనిచెపూ ఆయన ఇల్లాఅన్నాడు

"ఈచర్చసమయంలోదక్షిణాఫ్రికా ప్రతినిధి లేకపోవడం విచారకరం. ఐ.రా.స తీర్మానాలని పైకక్షి దక్షిణాఫ్రికాప్రభుత్వంతేత ఈ సమస్యను పరిష్కరింప చేస్తుందని భావిస్తాను."

భారతీయ సినీమా దిగ్రాజు కరాచీ మీదుగా గో వా చేరుకున్నారని పాకిస్తాన్ వార్తలు తెలుపుతున్నాయి

సెల్లూరు వద్ద రైలు ప్రమాదం

డ్రైవర్ మెలకువ ఫలితంగా తప్పిన వైనం

మెల్లూరు, జనవరి 8

నూజ్జు రైలుబండిని నడుపుతున్న డ్రైవరు మెలకువతో వ్యవహరించిన ఫలితంగా గత రాత్రి కొడవలూరుకు దగ్గర జరగవలసిన రైళ్ళ ప్రమాదం తప్పిపోయింది.

రైలు పట్టాలు సరిగాలేని స్థితిలోనే విషయం గ్రహించి వెంటనే మెల్లూరుకు వెళ్ళి, ఈ విషయాన్ని స్టేషన్ మాస్టర్‌కు ఆయన తెలియజేశారు.

ఏ డబ్ల్యు డి ఇన్‌స్పెక్టర్ అక్కడికి వెళ్లి రైలు పట్టాలను తనిఖీచేసి అన్ని రైళ్ళూ అక్కడ చాల మెల్లగా నడవాలనీ, సలహా యిచ్చారు. తత్ఫలితంగా మద్రాసు కలకత్తా మెయిల్, పూరీ పాసింజరూ మెల్లూరులో చాల సేపు ఆగిపోవలసివచ్చింది.

హిందీభాషా పరిజ్ఞానం

అ. భా. సమావేశాల్లో పాల్గొనగోరేవారికి అవసరమని మద్రాసు మంత్రి వెల్లడి

మద్రాసు, జనవరి 8

కాంగ్రెసు మహాసభలాంటి అఖిల భారత సమావేశాల్లో పరిగ్రహించాలంటే హిందీయేతర ప్రజలకు హిందీభాష తెలిసివుండటం అవసరమని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడన్నారు.

ఇదివరకు కాంగ్రెసు మహాసభలపై తన అభిప్రాయాలను తెలుపుతూ అక్కడ దాదాపు అందరూ హిందీలోనే ప్రసంగించడం వలన హిందీయేతర ప్రతినిధులు సభా కార్యక్రమంలో అంతగా పాల్గొనలేక పోయారన్నారు.

పార్టీ ఎన్నికల అనంతరం పార్లమెంటులో పరిస్థితి కూడా బహుశా యిదే విధంగా వుండవచ్చునని తాను భావించుకున్నట్లు ఆయన చెప్పారు.

"కొన్ని అరబ్బు దేశాలు సోవియట్ యూనియన్‌తో స్నేహ సంబంధాలు పెట్టుకొన్నాయి. అది సహజమూ, సబబూకూడ అరబ్బు ప్రజలయెడ రమ్యమయిన నిరపేక్షమయిన సద్భావం మూలాన్ది " అని అప్రకటన తెలిపింది.

బాగ్దాద్ కూటమి బలపరచడానికే

వీరూట్‌లోని వామపక్ష పత్రిక టెలిగ్రాఫ్ బిటెక్‌హోవర్ పథకాన్ని విమర్శిస్తూ మూసిపోతున్న బాగ్దాద్ కూటమిని నిలబెట్టడానికీ, ఇజ్రాయిల్‌ను బలపరచడానికీ అది ఉద్దేశించబడిందని వ్రాసింది.

మితవాదపత్రిక అల్ కాయిరో బిటెక్‌హోవర్ పథకాన్ని తెలంగాణ ప్రజలు తప్పక బలపరుస్తారనీ, కాని మరొక పాలస్తీనా వ్యవహారాన్ని, ముఖ్యంగా కాంటిలకు సమస్యను ప్రస్తావించకుండా తరిమివేశారనిచెపూ ఆయన ఇల్లాఅన్నాడు

"ఈచర్చసమయంలోదక్షిణాఫ్రికా ప్రతినిధి లేకపోవడం విచారకరం. ఐ.రా.స తీర్మానాలని పైకక్షి దక్షిణాఫ్రికాప్రభుత్వంతేత ఈ సమస్యను పరిష్కరింప చేస్తుందని భావిస్తాను."

అమెరికా సంకుచిత బుద్ధి

ఐసెన్‌హోవర్ పథకం మీద సిరియా ప్రభుత్వ విమర్శ

బీరూట్, జనవరి 7

మధ్య ప్రాచ్య వ్యవహారాలలో అమెరికా చాల సంకుచిత బుద్ధిని ప్రదర్శిస్తూందని సిరియా ప్రభుత్వం నేడొక ప్రకటనలో విమర్శించింది.

"ఐసెన్ హోవర్ మాటమాటకూ యూరపు రాజ్యాల ప్రయోజనాలు కాపాడాలనీ, యూరపు మాట లోటు రాకుండాపరిపాలనా అయ్యేటట్లు చెయ్యాలనీ చెప్పడం విచారకరం. ఒక దేశం తనకున్న సహజ సంపదలను తన ఇష్టం వచ్చినట్లు వినియోగపరచుకొనే హక్కున్నదని ఆయన అంగీకరించడం లేదు

"అరబ్బు రాజ్యాలు తమ్మట్ల విధానం అనుసరించకుండా చెయ్యడానికీ, సోవియటుతో సంబంధాలు లేకుండా చెయ్యడానికీ అమెరికా యిచ్చే ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందనేది స్పష్టం.

"కొన్ని అరబ్బు దేశాలు సోవియట్ యూనియన్‌తో స్నేహ సంబంధాలు పెట్టుకొన్నాయి. అది సహజమూ, సబబూకూడ అరబ్బు ప్రజలయెడ రమ్యమయిన నిరపేక్షమయిన సద్భావం మూలాన్ది " అని అప్రకటన తెలిపింది.

జోర్డాన్ రాజు అభిప్రాయం

అమ్మాన్, జనవరి 7

మధ్య ప్రాచ్యంలో అధికార ప్రాబల్య శూన్యత అనే దేనన్నా ఏర్పడితే దానిని మేము పగ్గుకోగలమని జోర్డాన్ రాజు హుస్సేన్ అమెరికా రాయబారికి తెలియపరచారని తెలుస్తోంది.

రాజకీయపు మరకులు లేకుండే పద్ధతిలో ఆర్థిక, సైనిక సహాయానికి అరబ్బు రాజ్యాలు అంగీకరిస్తాయని ఆయన చెప్పారట.

పంజాబులో ఎన్నికలు

చండీగఢ్, జనవరి 8

పూర్వపు పంజాబు రాష్ట్రంలో జనరల్ ఎన్నికలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 12 వ తేదీ వరకు జరుగబోతున్నాయి.

సరిహద్దున కేంద్ర ప్రాంతంలోవున్న ఈ రాష్ట్రంలో 21,516 గ్రామాలూ, 194 పట్టణాలూ వున్నాయి రాష్ట్ర వైశాల్యం 47,456 చదరపుమైళ్లు రాష్ట్రం మొత్తంమీద 9074665 వోటర్లున్నారు. వీరు రాష్ట్రశాసన సభకు 154 మంది సభ్యులనూ, లోక్ సభకు 22 మంది సభ్యులనూ ఎన్నుకోవలసివుంది.

కొత్తగా నియోజకవర్గాల పునర్విభజించిన ఫలితంగా రాష్ట్ర శాసనసభకు 121 నియోజకవర్గాలూ, పార్లమెంటుకు 17 నియోజకవర్గాలు ఏర్పడ్డాయి.

రాష్ట్రంలోని 18 జిల్లాలలోనూ పరిశీలకులు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేయడానికి ప్రధాన ఎన్నికల ఉద్యోగి సన్నాహాలు చేస్తున్నారు.

ఈసారిజరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలతో పాటుమహాసంఘాలసమితి జనసంఘం, నిమ్నజాతుల సమాఖ్య, కొత్తగా ఏర్పడిన లోక్‌రాజ్ పార్టీ సంఘాలు చేపార్ మండలిపాల్గొనబోతున్నాయి.

బొంబాయినుండి లోక్ సభకు శ్రీ డాంగే పోటీ

సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయం

బొంబాయి, జనవరి 8

సంయుక్త మహారాష్ట్ర సమితి తరఫున కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్. ఎ. డాంగే బొంబాయి కేంద్ర నియోజకవర్గంనుండి పార్లమెంటుకు పోటీ చేస్తారని నేటి రాత్రి సమితి ఒక ప్రకటన చేసింది.

క్రిందటి జనరల్ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలోనే శ్రీ డాంగే పోటీచేశారు. ఇప్పుడీ నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టాలని ప్రజాసోషలిస్టుపార్టీ పట్టుబట్టింది. కాని సంయుక్త మహారాష్ట్రసమితిలో భాగస్వాములుగావున్న యితర పార్టీల వారందరూ శ్రీ డాంగేనే నిలబెట్టాలని తీర్మానించారు ఇందుకు ప్రజాసోషలిస్టు పార్టీ తన అసంతృప్తిని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

సంయుక్త మహారాష్ట్రసమితి ఎన్నికలకమిటీ ఈ సమస్యపై ఒక తీర్మానం చేసింది.

అందులో యిలా వుంది

"ఈ నియోజకవర్గంలో సమితి తరఫున పోటీ చేయవలసిన అభ్యర్థిని నిర్ణయించే సమస్యపై తీవ్రమైన అభిప్రాయభేదం ఏర్పడింది. ఈ దురదృష్టకరమైన వివాదానికి స్వస్తిచెప్పి అన్ని పార్టీలవారు ఐక్యమై సమితి అభ్యర్థిని నెగ్గేందుకు హృదయపూర్వకంగా కృషి చేయగలరని సంయుక్త మహారాష్ట్రసమితి ఆశిస్తుంది "

సమస్తాంధ్ర తెలుగు వెంచే విషయమై, రాష్ట్ర ప్రభుత్వంక కేంద్ర ప్రభుత్వం చేసే సహాయంగురించి ఈ వారంలో నిర్ణయాలు వెలువడతాయట.

కేరళలోకమ్యూనిస్టు ప్ర.సో.పార్టీ చర్చలు

యింకా పూర్తి కాలేదని శ్రీ తానుపిళ్ళై వెల్లడి

తిరువేంద్రం, జనవరి 8

ఏయే నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేయాలన్న సమస్యపై యిటీవల ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితం ఖచ్చితమైన ఫలితాలు యింకతరగ రాలేదని కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ పట్టాభాను పిళ్ళై నేడు పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

సంప్రతింపులు సరళ కొనసాగుతూనే వుంటాయని ఆయన చెప్పారు.

సంప్రతింపులు విఫలమై వాయిదాలన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను ఆయన ఖండించారు.

పాకిస్తాన్, అరబ్బుల నిజమైన మిత్రమట

పాక్ అధ్యక్షునిధోరణి

కరాచీ, జనవరి 8

పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా నేడు తన ధనవంతుల్లో సిరియా అధ్యక్షుడు అల్ కువ్వాట్‌లీ గొరవ్వాడం విందులోనే కాదుకుండ దలచుండికి పైగా ప్రముఖుల ఈ విందులో పాల్గొన్నారు.

"పాకిస్తాన్ రాజ్యం పుట్టినదిలగాయకు అరబ్బుదేశాలతో స్నేహం దేనుకోడానికే ప్రయత్నిస్తున్నది. అరబ్బుదేశాల పట్ల మన వైఖరి తప్ప మాత్రమే మరేలాంటి వైఖరీలేదు" అని ఇస్కందర్ మీర్జా సిరియా అధ్యక్షునికి టోస్టు ఇస్తూ అన్నారు.

విశేషాంగ విధానాలు ఒకరికొకరు పరస్పరం భిన్నంగా ఉంటవచ్చునని, అంతర్జాతీయ స్నేహ సంబంధాలకు ఆటంకం కలగనక్కర లేదని ఆయన అన్నారు.

"నేను జాన్ స్నేహాన్ని అందరికీ తెస్తాను ఈ స్నేహం నిజమైనదనీ, నిజమైన స్నేహంగానే ఉండుండనీ అనేందుకు పాకిస్తాన్ గత చరిత్రే నిదర్శనమని చెప్పడానికి జాలా సంతోషిస్తున్నాను" అని ఇస్కందర్ మీర్జా తన ప్రసంగంలో అన్నారు.

సిరియా అధ్యక్షుడు జవాబు చెబుతూ, ఉభయదేశాల దృక్పథాలూ మరింత సన్నిహితం కావడానికే కృషి జరగాలని అన్నారు.

టెండరు నోటీసు

విజయవాడ కాలాకాశాయ్యాదు గ్రామపంచాయితీకి కేసరపల్లి గ్రామానికి సుమారు 200 యూనిట్లు తోలుటకు గాను నీలుకేసిన ఒ టెండర్లు 23-1-57వ తేదీలోగా కోరబడుతున్